# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




వినయంలేని విద్య
సుగుణంలేని రూపం
ఉపయోగం కాని ధనం
శౌర్యంలేని ఆయుధం
ఆకలిలేని భోజనం
పరోపకారం చేయని జీవితం వ్యర్థం


తెలంగాణ ఎడిటర్ విప్పల చంద్రశేఖర్ | ఆదివారం | 15.12.2024 | పేజీలు : 08 | నమూన సంచిక | వెల : అమూల్యం


# చిత్తశుద్ధితో గురుకులాల ప్రక్షాళన

- గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం సిద్ధం
- ప్రతి నెల 10లోపు విద్యా సంస్థలకు నిధులు
- ఇటీవలే గురుకులాల డైట్ ఛార్జీలు పెంచాం
- గురుకులాల బాటను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం
- గురుకుల పాఠశాలను సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి
- గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్రారంభం





హైదరాబాద్, ప్రజాభూమి

ఇటీవలే గురుకులాల డైట్ ఛార్జీలు పెంచాం. గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులు గురుకులాల విద్యార్థుల కంటే ఎక్కువనే భావన ఉంది. గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు అనే గుర్తింపు తీసుకురావాలి. గురుకులాల వ్యవస్థను పీవీ నరసింహారావు హయాంలో తీసుకొచ్చారు. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ఒకప్పటి గురుకుల విద్యార్థే. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి కూడా గురుకులాల విద్యార్థే. గురుకులాల విద్యార్థులు ఎందరో ఉన్నతస్థాయికి వెళ్లారు.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా మిగతా 2లో...

## దేశ ఐక్యతకు రాజ్యాంగమే ఆధారం

- దానిని దెబ్బతీసేందుకు విషబీజాలు
- భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు పూర్తి
- ఇవి యావత్ దేశం గర్వపడే క్షణాలు
- దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది
- ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

2లో



## సావర్కర్ రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలన్నారు

- బీజేపీ రాజ్యాంగాన్ని రక్షిస్తాననడం విడ్డూరం
- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్య



న్యూఢిల్లీ, ప్రజాభూమి

రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలని వీడీ సావర్కర్ చెబితే ఇప్పుడు బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని రక్షిస్తామని అనడం విడ్డూరంగా ఉందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. రాజ్యాంగంపై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో రాహుల్ పాల్గొన్నారు. రాజ్యాంగంలో అసలు భారతీయతే లేదనీ, దాని స్థానంలో మనుస్మృతి ఉండాలని ఆర్ఎస్ఎస్, బీజేపీ సిద్ధాంతకర్త వీడీ సావర్కర్ చెప్పిన మాటలను రాహుల్ గుర్తు చేశారు. ఏకలవ్యుడి బొటనవేలిని ద్రోణుడు నరికించినట్లే అదానీ, అంబానీ లాభం కోసం చిన్న వ్యాపారుల వేలిని బీజేపీ కత్తిరించిందని రాహుల్ వ్యాఖ్యానించారు. అగ్నివీర్, ప్రశ్నపత్రాల లీక్‌ల ద్వారా యువత బొటనవేలిని కత్తిరించారని మండిపడ్డారు. మద్దతుధర కోసం ఉద్యమిస్తున్న రైతుల బొటనావేలిని కత్తిరించారని దుయ్యబట్టారు. సామాజిక, ఆర్థిక సమానత్వం లేకుంటే రాజకీయ సమానత్వం ఉండదని అంబేద్కర్ చెప్పారన్న రాహుల్, కులగణనతో సమానత్వం వైపు అడుగులేస్తామని తెలిపారు. మతం, జాతి, కులం, లింగం లేదా జన్మస్థలం ఆధారిత వివక్షను నిషేధించాలని రాజ్యాంగం మిగతా 2లో...

## దేశానికే ఆదర్శంగా కులగణన

- 98 శాతం కులగణన పూర్తి
- ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీలు పేదలకే అందుతున్నాయ్
- అమ్మలా ఉండే తెలంగాణ తల్లినే తెచ్చుకున్నాం
- రైతాంగ పోరాటంలో తెగువ చూపిన దొడ్డి కొమురయ్య
- కురుమ భవన ప్రారంభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి
- ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది
- ఎట్టిపరిస్థితుల్లో ఎస్సీ కులాలకు అన్యాయం చేయను
- అందరికీ న్యాయం చేసే బాధ్యత నాదే
- గ్లోబల్ మాదిగ డే కార్యక్రమంలో సీఎం రేవంత్

2లో



## నేటి నుంచి గ్రూపు-2 పరీక్షలు

- పూర్తి ఏర్పాట్లు చేసిన అధికారులు
- తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలు
- గ్రూప్-2 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశాం
- ప్రతి అభ్యర్థికి బయోమెట్రిక్ తప్పనిసరి
- టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం

2లో




## మొదలైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే

- డిసెంబర్ 31 వరకు పూర్తి
- పలు జిల్లాల్లో మార్గ దర్శకాలను జారీచేసిన కలెక్టర్లు

హైదరాబాద్, ప్రజాభూమి :

తెలంగాణ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే మిగతా 2లో...



## కాంగ్రెస్ నిర్లక్ష్యం గురుకుల పాలిట శాపం

- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించిన హరీశ్‌రావు
- వరుస ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో కలవరం
- కనీసం నాణ్యమైన ఆహారాన్ని కూడా అందించలేరా..? : బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు

6లో



## త్వరలోనే బాధిత కుటుంబాన్ని కలుస్తా

- కేసు విషయంలో ఎన్నో మాట్లాడాలని ఉన్నా
- కోర్టు ఆదేశాల మేరకు మాట్లాడలేకపోతున్నా
- థియేటర్‌లో ఘటన అనుకోకుండా జరిగింది
- ఘటనలో నా ప్రమేయం లేదు : అల్లు అర్జున్
- చంచల్‌గూడ జైలు నుంచి విడుదలైన అల్లు అర్జున్
- అల్లు అర్జున్ అరెస్టును ఖండినిచిన సినీ ప్రముఖులు

6లో



# సావర్కర్ రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలన్నారు

మొదటిపేజీ తరువాయి

చెబితే బీజేపీ మాత్రం విద్వేషాన్ని వ్యాప్తి చేస్తోందని తెలిపారు. మనుస్మృతి వంటి ప్రాచీన విధానాలతోనే దేశం నడవాలని బీజేపీ కోరుకుంటోందని ఆరోపించారు. రాజ్యాంగం గురించి, భారతదేశాన్ని ఎలా నడపాలని ఆర్ఎస్ఎస్ సుప్రీం లీడర్ సావర్కర్ భావించారో చెబుతూ నా ప్రసంగాన్ని ప్రారంభించాలనుకుంటున్నాను. "రాజ్యాంగంలో చెత్త విషయం ఏమిటంటే, దానిలో భారతీయత ఏమీ లేదు. మనుస్మృతి అనేది మన హిందూ దేశానికి వేదాల తర్వాత అత్యంత పూజనీయమైనది. మన ప్రాచీన కాలం నుంచి మన సంస్కృతి, ఆచారాలు, ఆలోచనలు, ఆచరణలకు ఆధారమైంది." ఇవి సావర్కర్ చెప్పిన మాటలు. సావర్కర్ తన రచనల్లో మన రాజ్యాంగంలో భారతీయత ఏమీ లేదని స్పష్టంగా చెప్పారు. రాజ్యాంగాన్ని మనుస్మృతితో భర్తీ చేయాలని ఆయన చెప్పారు. దానికి వ్యతిరేకంగానే మేం పోరాటం చేస్తున్నామన్నారు. మరోవైపు, భారత్‌లో అందరికీ సమాన ఓటు హక్కు ఉన్నప్పటికీ ఇక్కడ మైనారిటీలకు ఎలాంటి హక్కులు ఉండడం లేదని దుష్ప్రచారం చేయడం సరికాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ విపక్షాలకు హితవు పలికారు. 75 ఏళ్ల రాజ్యాంగ ప్రస్తానంపై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో మాట్లాడిన రిజిజూ మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్‌తోపాటు ఎన్‌డీఏ ప్రభుత్వాలు కూడా ఎంతో కృషి చేశాయని చెప్పారు. ఇప్పుడు విపక్షాలు వారి వ్యాఖ్యలతో అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠను దిగజార్చవద్దని హితవు పలికారు. భారత్‌లో మైనారిటీలకు చట్టబద్ధమైన భద్రత ఉందన్న మంత్రి ప్రభుత్వం ఆ నిబంధనకు కట్టుబడి ఉందని వివరించారు. ఐరోపా దేశాల్లో 48 శాతం మైనారిటీలు, ముఖ్యంగా ముస్లింలు వివక్ష ఎదుర్కొంటున్నారని ఒక సర్వేలో తేలిందన్నారు. ఫ్రాన్స్, స్పెయిన్ దేశాల్లో బురాలు ధరించిన ముస్లింలపై అభ్యంతరం వ్యక్తం అవుతోందని గుర్తుచేశారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌లోని సిక్కులు, హిందువులు, క్రైస్తవుల పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలిసిందేనని వివరించారు. టిబెట్‌లో అయినా మయన్మార్, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్గానిస్థాన్‌లో అయినా- మైనారిటీల పట్ల అణచివేత జరిగితే, వారికి ఏదైనా కష్టం వస్తే వారు రక్షణ పొందేందుకు మొదట వచ్చే దేశమేదైనా ఉందంటే అది భారతదేశమే. ఇది సురక్షితం కాబట్టే ఇక్కడకు వస్తారు. అలాంటప్పుడు ఈ దేశంలో మైనారిటీలకు భద్రత లేదని ఎలా అంటారు మైనారిటీ, మెజారిటీ వ్యక్తుల మధ్య, ప్రతీ ఇంట్లో ప్రతీ కుటుంబంలో చిన్న చిన్న గొడవలు రావడం సహజం. అంతమాత్రాన దేశ ప్రతిష్టను దెబ్బతీసే మాటలు మాట్లాడకూడదు. ఒక పార్టీ కోసం ఈ మాట చెప్పడం లేదు, దేశం కోసం చెబుతున్నారాణి అన్నారు.

## మొదలైన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల సర్వే

మొదటిపేజీ తరువాయి

మొదలైంది. శనివారం నుంచి మొదలైన ఈ సర్వే, డిసెంబర్ 31 వరకు జరగనుంది. దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్నారు. ఇప్పటికే గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించిన జిల్లా కలెక్టర్లు అందుకు సంబంధించి మార్గ దర్శకాలను జారీ చేశారు. రోజుకు కనీసం 20 దరఖాస్తులను సర్వే చేయాలన్నది ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా ప్రతీ 500 దరఖాస్తులకు ఒక సర్వేయర్ ఉండనున్నారు. పట్టణాల్లో వార్డు అధికారి, బిల్ కలెక్టర్, జూనియర్ అసిస్టెంట్ ఉంటారు. అదే గ్రామాల్లో అయితే గ్రామ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది వివరాలు సేకరించనున్నారు. ఒకరోజు ముందుగానే సర్వే గురించి గ్రామాలు, వార్డులకు సమాచారం ఇచ్చారు. దీనికి సంబంధించి పత్రాలను రెడీ చేయాలని ఇప్పటికే తెలిపారు. ఇక కలెక్టర్లు, హౌసింగ్ శాఖ పీడీలు దిగువస్థాయికి వెళ్లి యాప్‌లో వివరాల నమోదు తీరును గమనిస్తున్నారు. ఇళ్ల కేటాయింపులో తొలుత వికలాంగులకు, అనాథలు, ఒంటరి మహిళలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కార్మికులు, ఆదివాసీలకు ప్రయార్టీ ఇవ్వనుంది ప్రభుత్వం. ఈ విషయాన్ని స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇక దరఖాస్తుదారుడు ఉన్న సొంత ఇల్లు లేదా అద్దె ఇంటి ఫోటోలు తీసి అందులో యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. దీనికితోడు వారికున్న స్థలాల వివరాలు సేకరిస్తున్నారు. ఇలా చేయడం వల్ల అసలైన లబ్దిదారులకు న్యాయం జరుగుతుందని ప్రభుత్వం ఆలోచన. డబుల్ బెడ్రూమ్ ఇళు ఇస్తున్నట్లు గత ప్రభుత్వం ప్రకటించింది. కేవలం కార్యకర్తలకు మాత్రమే వచ్చాయి. ఈసారి అలా కాకుండా అసలైన లబ్ధిదారులను న్యాయం జరిగేలా చేస్తోంది కాంగ్రెస్ సర్కార్. ఏడాదికి నాలుగున్నర లక్షల మంది ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఓవరాల్‌గా పరిశీలిస్తే రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఆలోచన చేస్తోంది. ఎన్నికల సమయంలో పార్టీ ఇచ్చిన హామీ నెరవేరుతుందని అధికార పార్టీ భావిస్తోంది.


## నేటి నుంచి గ్రూపు-2 పరీక్షలు

హైదరాబాద్, ప్రజాభూమి

రాష్ట్ర వ్యాప్తంగా రేపు, ఎల్లుండి గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి టీజీపీఎస్సీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలను ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించనున్నారు. 783 పోస్టుల భర్తీకి 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ విడుదలైంది. పలు కారణాల వల్ల గ్రూప్-2 పరీక్ష వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ నెల 15, 16 తేదీల్లో పరీక్షలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. పరీక్షకు హాజరయ్యే వారు హాల్ టికెట్‌తో పాటు ఇటీవల దిగిన పాస్ పోర్టు సైజు ఫొటో, ప్రభుత్వంచే జారీ చేయబడ్డ ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని అధికారులు సూచించారు. ఇక మహిళా అభ్యర్థులకు మంగళసూత్రం, గాజుల వరకే అనుమతించనున్నారు. ఇతర ఆభరణాలు ఉంటే అనుమతించమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ చెప్పులే ధరించాలన్నారు. బెల్ట్‌లు, రిమోట్ కీస్‌కు అనుమతి లేదని తెలిపారు. వచ్చే ఏడాది మార్చి నాటికి గ్రూప్-1, 3 పరీక్షల ఫలితాలు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఇక నేడు, రేపు నిర్వహించబోయే గ్రూప్-2 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. టీజీపీఎస్సీ కేవలం సిలబస్ మాత్రమే ఇస్తుందని, ఏ బుక్ చదవాలన్నది అభ్యర్థుల ఇష్టమని ఆయన చెప్పారు. గ్రూప్-2 ఇప్పటి వరకు నాలుగు సార్లు వాయిదా పడింది. హైకోర్టు, సుప్రీంకోర్టులో గ్రూప్-2 ఎగ్జామ్‌కు అన్ని అడ్డంకులు తొలగిపోయాయి. 5 లక్షల 51 వేల మంది గ్రూప్-2 కోసం దరఖాస్తు చేసుకున్నారు. 75 శాతం ఇప్పటి వరకు హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారు. అభ్యర్థులు ధైర్యంగా పరీక్షలు రాయండి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తాను అని బుర్రా వెంకటేశం తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై నమ్మకం ఉంచి పరీక్షలురాయండి. ఎవరి ఓఎంఆర్ షీట్ వారికే ఉంటుంది. ప్రతి అభ్యర్థికి బయోమెట్రిక్ తప్పనిసరి. వేగంగా గ్రూప్-2 పరీక్షల ఫలితాలు ఇస్తాం. పది రోజులుగా అన్ని అంశాలను సమీక్షించుకున్నాం. పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయని టీజీపీఎస్సీ చైర్మన్ పేర్కొన్నారు.

## రేపు వన్‌నేషన్.. వన్ ఎన్నికల బిల్లు

న్యూఢిల్లీ,ప్రజాభూమి:




దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఈ ముసాయిదా బిల్లులు ఈనెల 16వ తేదీన లోక్‌సభ ముందుకు రానున్నట్లు తెలిసింది. ఈ మేరకు అధికారిక వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. డిసెంబర్ 16న 'వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు'ను లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించాయి. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరుపడం మొదలైంది.

# చిత్తశుద్ధితో గురుకులాల ప్రక్షాళన

మొదటిపేజీ తరువాయి

చిలుకూరులో గురుకుల పాఠశాలను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. అనంతరం గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్‌ను ప్రారంభించారు. ప్రైవేట్ స్కూళ్లు వచ్చాక కొంతవరకు గురుకులాల ప్రభావం తగ్గిందని సీఎం అన్నారు. గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ సర్కారు డైట్ ఛార్జీలు పెంచలేదని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక గురుకులాల డైట్ ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు. 40 శాతం డైట్ ఛార్జీలు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచడం చరిత్ర అని సీఎం అన్నారు. 16 ఏళ్లలో ఒక్కసారైనా కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదని మండిపడ్డారు. పారు. డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్నారు. విద్యార్థులపై పెడుతున్న పెట్టుబడి ఖర్చు కాదని, భవిష్యత్తులో పునర్ నిర్మాణం కోసం పెట్టే ఖర్చు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. గురుకులాల్లో మార్పులు తీసుకు వస్తున్నామని, ఇక్కడి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని సీఎం తెలిపారు. "ఆర్థిక ఇబ్బందుల వల్ల పిల్లలను హాస్టళ్లలో పెడుతున్నారు. మనల్ని నమ్మి తల్లిదండ్రులు పిల్లలను గురుకులాల్లో పెడుతున్నారు. విద్యార్థుల మృతిపై మనం ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, సిబ్బందిపై ఉంది. గతంలో డైట్ విషయంలో బిల్లులు రాలేదని నాణ్యత తగ్గిస్తున్నామని చర్చలు వస్తున్నాయి. ప్రతి నెల 10లోపు గ్రీన్‌ఛానల్



ద్వారా అన్ని విద్యాసంస్థలకు సంబంధించిన నిధులు వస్తాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో ఉచితంగా కరెంట్ ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చాం. ప్రతి రోజు అధికారులు డైట్ తిని, నాణ్యత చూడాలని సూచించామన్నారు. 75 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఐటీఐల్లో చేరితే కచ్చితంగా ఉద్యోగం వస్తుందని అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. రంగారెడ్డి జిల్లాలోనే యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీ ఉందని గుర్తు చేశారు. స్కిల్స్ వర్సిటీ దేశానికే ఆదర్శమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. చిన్నారులతో సీఎం రేవంత్ రెడ్డి కాసేపు ముచ్చటించి, మధ్యాహ్న భోజనం వారితో కలిసి చేశారు.

# దేశ ఐక్యతకు రాజ్యాంగమే ఆధారం

న్యూఢిల్లీ,ప్రజాభూమి:

భారత రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందని ప్రధాని మోదీ అన్నారు. ఎందరో మహానుభావులు కలిసి మన రాజ్యాంగాన్ని రచించారని చెప్పారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో మోదీ మాట్లాడారు. ప్రజాస్వామ్య పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశం గర్వపడే క్షణాలని అన్నారు. "దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది. దేశ అధ్యక్షురాలిగా ఆదివాసీ మహిళ ఎన్నికయ్యారు. మహిళలకు అన్ని రంగాల్లోనూ గౌరవం దక్కాలి. మన రాజ్యాంగం మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలిచింది. దేశం అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. ఈ దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలి. ప్రజల మధ్య ఐకమత్యం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. భిన్నత్వంలో ఏకత్వం మనదేశ గొప్ప విధానం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత స్వార్థపరుల వల్ల అనేక కష్టాలు పడ్డాం. బానిస మనస్తత్వంతో ఉన్నవాళ్లు దేశాభివృద్ధికి ఆటంకం కలిగించారు. దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు విషబీజాలు నాటారు" అని మోదీ అన్నారు. ఉపాధిని వెతుక్కుంటూ పేదలు పలు ప్రాంతాలకు వెళ్తారని, పేదలకు ఇబ్బంది లేకుండా 'వన్ నేషన్ - వన్ రేషన్ కార్డ్' విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. "పేదలు ఎక్కడున్నా రేషన్ సులువుగా తీసుకోలగాలి. ఆయుష్మాన్ కార్డు ద్వారా ఉచితంగా వైద్య చికిత్స అందిస్తున్నాం. డిజిటల్ ఇండియా దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. మన రాజ్యాంగం అన్ని భాషలను గౌరవించింది. రాష్ట్రాల మాతృభాషల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టాం. మాతృభాషలో చదివిన పిల్లల్లో సమగ్ర వికాసం సాధ్యపడుతుంది" అని మోదీ అన్నారు. "మన రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు, రాజ్యాంగ నిర్మాతల కృషిని మట్టిపాలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించింది. భిన్నత్వంలో ఏకత్వ భావనను ఆ పార్టీ అర్థం చేసుకోలేదు. రాజ్యాంగ శక్తి, ప్రజల ఆశీర్వాదం మాకున్నాయి. మా పరిపాలన చూసి ప్రజలు మూడు సార్లు మాకు అధికారం ఇచ్చారు. ఎన్ని కష్టాలు వచ్చినా రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలు అండగా నిలిచారు. ఈ దేశాన్ని ఒకే కుటుంబం 55 ఏళ్లపాటు పాలించింది. ఆ కుటుంబం ఈ దేశానికి అనేక విధాలుగా నష్టం కలిగించింది. 1947 నుంచి 1952 వరకు ఎన్నికైన ప్రభుత్వం మనకు లేదు. ఆ సమయంలో ఆ కుటుంబం ఈ దేశానికి చేసిన నష్టం అంతా ఇంతా కాదు. రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు అనేక విధాలుగా ప్రయత్నించారు. రాజ్యాంగ మార్పుపై రాష్ట్రాల సీఎంలకు నెహ్రూ లేఖలు రాశారు. ఆయన తప్పు చేస్తున్నారని అప్పటి స్పీకర్ రాజేంద్ర ప్రసాద్ చెప్పారు. ఎంతోమంది పెద్దలు సలహాలు ఇచ్చినా నెహ్రూ వినలేదు. రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు అనేకసార్లు ప్రయత్నించారు" అని మోదీ వ్యాఖ్యానించారు. "ఆనాటి కాంగ్రెస్ నేతలు రాజ్యాంగానికి 75 సార్లు సవరణలు చేశారు. ఎమర్జెన్సీ విధించి ప్రజల హక్కులు హరించారు. వేలాది మందిని జైళ్లకు తరలించారు. కోర్టుల నోరు, పత్రికల గొంతు నొక్కేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదోన్నతిని కూడా అడ్డుకున్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అనేక కుట్రలు పన్నారు. నెహ్రూ, ఇందిర, రాజీవ్ ముగ్గురూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీశారు. కీలక నిర్ణయాలు తీసుకునేది పార్టీ అధ్యక్షురాలు అని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అన్నారు. ఇదే కాంగ్రెస్ పాలన తీరుకు నిదర్శనం" అని మోదీ విమర్శలు గుప్పించారు. లోక్‌సభలో రాజ్యాంగంపై రెండో రోజులుగా చర్చ జరుగుతోంది. అధికార, విపక్ష ఎంపీలు రాజ్యాంగంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. రాజ్యాంగంపై చర్చకు ప్రధాని మోదీ సమాధానం ఇస్తున్నారు. నిన్న రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. దీనిపై విపక్షాల నుంచి ప్రియాంక గాంధీ స్పందించారు. రెండో రోజు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రారంభించారు. రెండో రోజు కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రాజ్యాంగంపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమయంలో అదానీ, అగ్నివీర్, పార్శ్వ ప్రవేశానికి సంబంధించి మోదీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డాడు. ఈ నేపథ్యంలోనే విపక్షాల ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభకు వచ్చారు. ప్రధాని మోదీ లోక్‌సభకు చేరుకోగానే బీజేపీ ఎంపీలు జై శ్రీరామ్ నినాదాలు చేయడం ప్రారంభించారు. 75 ఏళ్ల రాజ్యాంగ యాత్ర గొప్ప ప్రయాణం అని ప్రధాని మోదీ అన్నారు. మన రాజ్యాంగ నిర్మాతల దీర్ఘకాలిక దృక్పథం, సహ కారంతో ముందుకు సాగుతున్నాం. ఇది సంబరాలు జరుపుకో వాల్సిన క్షణం అని ప్రధాని మోదీ అన్నారు. ఈ ఉత్సవంలో పాల్గొన్న వారందరికీ ప్రధాని మోదీ అభినందనలు. లోక్‌సభలో రాజ్యాంగంపై జరిగిన చర్చకు ప్రధాని మోదీ స్పందిస్తూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, ఆ సమయంలో భారతదేశానికి వ్యక్తీకరించిన అన్ని అవకాశాలను అధిగమిస్తూ భారత రాజ్యాంగం ఇక్కడికి తీసుకువచ్చిందని అన్నారు. ఈ గొప్ప విజయానికి రాజ్యాంగ నిర్మాతలతో పాటు దేశంలోని లక్షలాది మంది పౌరులకు గౌరవపూర్వకంగా నమస్కరిస్తున్నా నన్నారు. రాజ్యాంగ నిర్మాతలు ఈ విషయంలో చాలా స్పృహతో ఉన్నారని ప్రధాని మోదీ అన్నారు. 1950 నుంచి భారతదేశంలో ప్రజాస్వామ్యం వస్తోందని నమ్మలేదు. భారతదేశ ప్రజాస్వామ్యం, భారతదేశ గణతంత్ర గతం చాలా గొప్పది. ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు ప్రధాని మోదీ. అందుకే భారతదేశాన్ని నేడు ప్రజాస్వామ్య మాతగా పిలుస్తున్నారు. మనది భారీ ప్రజాస్వామ్యం మాత్రమే కాదు, ప్రజాస్వామ్యానికి తల్లి కూడా అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మహిళా సాధికార తపై ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. రాజ్యాంగంలో మహిళా శక్తి కీలక పాత్ర పోషించిందని ప్రధాని మోదీ అన్నారు. చాలా దేశాలు మహిళలకు ఓటు హక్కును చాలా ఆలస్యంగా ఇచ్చాయ ని, అయితే భారతదేశంలో రాజ్యాంగం మొదటి నుండి మహిళ లకు ఈ హక్కును కల్పించిందని ఆయన గుర్తు చేశారు. భారత ప్రజాస్వామ్యం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు . అందుకే భారతదేశాన్ని ప్రజాస్వామ్య మాతగా పిలుస్తారు. మనది పెద్ద ప్రజాస్వామ్యం మాత్రమే కాదు. మనం ప్రజాస్వామ్యానికి తల్లి వంటిదని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

# దేశానికే ఆదర్శంగా కులగణన



హైదరాబాద్, ప్రజాభూమి

కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీలు పేదలకే అందుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అమ్మలా ఉండే తెలంగాణ తల్లినే తెచ్చుకున్నామని అన్నారు.. ఆ విగ్రహం మన అమ్మకు, అక్కకు ప్రతిరూపమని పేర్కొన్నారు. దేశానికే ఆదర్శంగా కులగణన చేపడుతున్నామని వివరించారు. 98 శాతం కులగణన జరిగిందని వెల్లడించారు. హైదరాబాద్‌లోని కోకాపేట్‌లో కురుమ భవన ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుమల నిజాయితీని, గొప్పతనాన్ని ముఖ్యమంత్రి కొనియాడారు. కురుమలు అత్యంత నమ్మకస్తులని తాను ఎప్పుడూ చెబుతూ ఉంటానని, ఊళ్లో భూమి అమ్ముకోవాలంటే ముందు కురుమలకు అమ్ముకోవాలని చెబుతుంటానని తెలిపారు. పార్లమెంటులో కూడ కురుమ సోదరుల ప్రాతినిధ్యం పెంచుతామని చెప్పారు."కురుములకు భూమి అమ్మితే డబ్బు నడుముకు కట్టుకుని తెచ్చి ఇస్తారు.. వారు ఇచ్చిన డబ్బును లెక్కపెట్టుకోవాల్సిన అవసరం లేదు. దొడ్డి కొమురయ్య ఆనాడు రైతాంగ పోరాటంలో తెగువ చూపారు. దొడ్డి కొమురయ్య రైతాంగ పోరాటాన్ని ముందుండి నడిపారు. కురుమలు తెలంగాణ పునర్‌నిర్మాణంలో భాగస్వాములు కావాలనేది ప్రభుత్వ కోరిక. ఈ కురుమ భవనం విద్యకు వేదిక కావాలని అన్నారు. కురుమలకు, యాదవులకు రెండేసి చొప్పున ఎంపీ సీట్లు ఇచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కురుమలను గెలిపించుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. గెలవకపోతే టికెట్లు ఎందుకు ఇచ్చారని ప్రశ్నలు వస్తాయని చెప్పారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కురుమ వర్గానికి చెందిన వ్యక్తినేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎట్టిపరిస్థితుల్లో ఎస్సీ కులాలకు అన్యాయం చేయనని, రిజర్వేషన్ల విషయంలో అందరికీ న్యాయం చేసే బాధ్యత తనదేనని తెలిపారు. హైదరాబాద్ లోని హెూటల్ దసపల్లాలో గ్లోబల్ మాదిగ డే %-% 2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తరాల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం ఓ వర్గం చేస్తున్న పోరాటానికి మద్ధతుగా.. ఇటీవల సుప్రీం కోర్టు నుంచి సానుకూల తీర్పు వెలువడింది. దానిని ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టులోని మాదిగ ఉపకులాల రిజర్వేషన్ల కేసులో బలమైన వాదనలు వినిపించినట్లు వెల్లడించారు. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మాదిగ కుల ఉపకులాల రిజర్వేషన్లపై స్పష్టమైన విధానాన్ని తెలియజేసిందని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ అంశంపై ఎన్నికల సమయంలోనే తమ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టమైన ప్రకటన చేశారని గుర్తు చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. మాదిగలకు సంబంధించి అనుకూల నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు దానంతట అదే రాలేదని వ్యాఖ్యానించిన సీఎం రేవంత్ రెడ్డి.. మాదిగలకు అనుకూలంగా తీర్పు రావటంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ గారి నేతృత్వంలో ప్రత్యేకంగా న్యాయవాదులను నియమించి వాదనను వినిపించినట్లు తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు విలువరించటంతో ఇక రాష్ట్ర ప్రభుత్వం సైతం ఆ తీర్పును తూచా తప్పకుండా అమలు చేస్తుందని శాసనసభ వేదిక ప్రకటించినట్లు సీఎం తెలిపారు. తెలంగాణ సమస్యలానే ఎస్సీ వర్గీకరణ సమస్యను జఠిలంగా మారిపోయిందన్న సీఎం రేవంత్ రెడ్డి.. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వాలు నిర్ణయం తీసుకుని అమలు చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. తరాలుగా మాదికలు ఆకాంక్షిస్తున్నట్లుగా రిజర్వేషన్ల వర్గీకరణ అంశంలో న్యాయం ఉందని.. వారికి న్యాయం చేయాలని ఆలోచన తమ ప్రభుత్వానికి ఉందని తెలిపారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే కార్యచరణ మొదలుపెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా వర్గీకరణను అమలు చేసేందుకు చేపట్టాల్సిన విధివిధానాలు పై అధ్యయనం చేసేందుకు అధ్యయనం చేస్తున్నామని, అందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించినట్లు తెలియజేశారు. 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని జ్యుడిషియల్ కమిషన్ సైతం నియమించినట్లు వెల్లడించారు. మరో వారం రోజుల్లో నివేదిక వచ్చే అవకాశం ఉందని, దాని ఆధారంగానే ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం మాదిగ కులస్తులు అడగకుండానే ప్రభుత్వంలో మంచి అవకాశాలు కల్పిస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి.. సీఎం పేషీలో ఆ సామాజిక వర్గం వాళ్లు ఉండాలనే ఉద్దేశ్యంతోనే డాక్టర్ సంగీతను నియమించినట్లు తెలిపారు. వందల ఏళ్ల చరిత్ర ఉన్న ఉస్మానియా యూనివర్శిటీలో ఎన్నడూ లేనివిధంగా వైస్ ఛాన్స్ లర్ గా ఈ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించినట్లు తెలిపారు. %××% వీసీగా, విద్యా కమిషన్ మెంబర్ గా, ఉన్నత విద్యా శాఖలో మాదిగ సామాజిక వర్గానికి అవకాశం కల్పించామంటూ ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న స్కిల్ యూనివర్సిటీ బోర్డు డైరెక్టర్ గాను పగిడిపాటి దేవయ్యను నియమించామన్న రేవంత్ రెడ్డి.. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం మాదిగ సామాజిక వర్గానికి అన్యాయం జరగదని, జరగనివ్వనని తెలిపారు. ఎస్సీలకు న్యాయం చేసేందుకు అన్ని విషయాలు విధాలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అయితే ఎస్సీ వర్గీకరణ అమల్లో కొంత ఆలస్యం కావచ్చని.. కానీ తప్పక న్యాయం జరుగుతుందని ఈ విషయంలో ఎవరికీ ఎటువంటి అనుమానాలు అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ వర్గీకరణను సమర్థవంతంగా అమలు చేసి బాధితులకు న్యాయం చేసే బాధ్యత తనదేనని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# అన్ని హాస్టల్లో ఒకే ఒకే తరహా భోజనం: ఎమ్మెల్యే ఆది

## - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

ప్రభుత్వానికి చెందిన అన్ని హాస్టళ్లలో విద్యార్థులందరికీ ఒకే తరహా భోజనం అందించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, టీచర్లు విద్యార్థులను సరిగా పట్టించుకోకుండా, బాధ్యత రహితంగా వ్యవహరిస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న న్యూ కమాన్ డైట్ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ స్కూల్ (గర్ల్స్ మానాల) లో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంట గది, బియ్యం కూరగాయలను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో కామన్ డైట్ మెనూ ను ప్రారంభించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సరదాగా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గురుకులాల్లో చదువుతున్న ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ లలో బలమైన ఆహారాన్ని అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు, ఎమ్మెల్యేలు హాస్టల్ లలో సందర్శిస్తున్నారని అన్నారు. గురుకులాల్లో చదువుతున్న 8 లక్షల మంది విద్యార్థులకు బలమైన ఆహారం అందించాలని నిపుణులైన డాక్టర్ ల సమక్షంలో డైట్ మెనూ ఏర్పాటు ప్రభుత్వం చేసిందని అన్నారు . రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకాల్లో ఒకే రకమైన డైట్ ను ప్రారంభం చేశామని, రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణం లో నేడు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. మన ఇంట్లో పిల్లలకు ఏ విదంగా ఆహారం అందిస్తున్నామో ప్రజా ప్రభుత్వంలో గురుకులల్లో పిల్లలకు నాణ్యమైన ఆహారం అందజేయడం జరుగుతుందని, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలు దాగివున్న ప్రతిభను గుర్తించి వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా ప్రోత్సాహం అందించాలని అన్నారు. పాఠశాలలోనే 15 మంది





విద్యార్థులను ఒక గ్రూపుగా తీసుకొని వారికి సబ్జెక్టుల వారీగా రివ్యూలు నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్రంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా ప్రత్యేక ప్రణాళికను ప్రభుత్వం రూపొందిస్తుందని, గతంలోనే ఐటిఐ లను ఏటీసీలుగా అప్డేట్ చేయడం జరిగిందని, త్వరలోనే 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందనిఅన్నారు . విద్యార్థులను సరిగా పట్టించుకోకుండా బాధ్యత రహితంగా ప్రవర్తిస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు..ప్రజా ప్రభుత్వ%శీ%లో గురుకులాల్లోని పిల్లలను తమ ఇంటి పిల్లలుగా భావించి వారికి పౌస్టికారమైన ఆహారం నాణ్యమైన భోజనం అంద చేయడం జరుగుతుందనిఅన్నారు అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించామనిఅన్నారు .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచామని,గతంలో మూడు నుంచి ఏడవ తరగతి వరకు రూ. 950 డైట్ చార్జీలు ఉండగా, నేడు రూ. 1330 గా , 8 నుంచి 10 వ తరగతి వరకు రూ.1100 ఉండగా నేడు రూ. 1540, ఇంటర్ నుండీ పీజీ వరకు రూ. 1500 ఉండగా నేడు రూ.2100 ప్రభుత్వం పెంచిందని అన్నారు. గతంలో ఉన్న కాస్మోటిక్ చార్జీలను మూడు నుంచి ఏడవ తరగతి వరకు కాస్మోటిక్ చార్జీలు 55 ఉండగా నేడు 175గా ,8 నుండీ 10 వ తరగతి వరకు 75 ఉండగా నేడు 275 కు పెంచడం జరిగిందన్నారు. రాబోయే కాలంలో ఆరోగ్యంగా ఉంటూ మానసికంగా బలంగా ఉంటూ తెలంగాణ అభివృద్ధిలో విద్యార్థులంతా భాగస్వామ్యులు కావాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం రాగానే 2 లక్షల రూపాయల రుణమాఫీ చేశాం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్ అందిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకూ 120 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారాని, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం, కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నామని అన్నారు. మన ప్రాంతంలో రుద్రంగి మండల కేంద్రానికి నూతన ఏటీసీ సెంటర్ మంజూరు చేయడం జరిగిందని, ఏటీసీల్లో చదివిన విద్యార్థులకు భవిష్యత్తులో స్కిల్స్ పెంపొందించడంతోపాటు ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయని అన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, తహసిల్దార్ మహేశ్, సీఐ వీరప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కానికరపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.


# ముంపు గ్రామాల ప్రజలకు అండగా ఉంటా



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

ముంపు గ్రామాల ప్రజలకు అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం వేములవాడ అర్బన్ మండలం చింతల్టాన గ్రామంలో మంజూరి అయిన 7 లక్షల 61 వేల విలువగల 19 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. అందులో భాగంగా రాజవ్ ఆరోగ్యశ్రీ పది లక్షలకు పెంచడం జరిగిందని ఉన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రాష్ట్రంలో ఇప్పటివరకు 800 కోట్ల పైచీలుకు ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటీ నుండి ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయనిది, ఎల్ వో సి ల ద్వారా సుమారు 10 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనాడు మీ కష్టాల్లో పాలు పంచుకున్న ముంపు గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కారానికి సంకేపల్లి గ్రామంలో రేవంత్ రెడ్డి ను తీసుకురావడం జరిగిందన్నారు. అనాడు మన సమస్యల పరిష్కారానికి పొన్నం ప్రభాకర్, జీవన్ రెడ్డి, వంటి వారు అండగా ఉన్నారని గుర్తు చేశారు. గత నేల 20 తేదిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ వచిన్న సందర్భంగా ప్రజలకు 4696 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేశారు. రానున్న రోజుల్లో పార్టీలకతీతంగా ఏ పార్టీ వారు అని చూడకుండా లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ముంపు గ్రామాలలో పెండింగ్లో ఉన్న 3600 దరఖాస్తులకు కూడా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. మీలో ఒకడిగా ఉంటూ మీ సమస్యల్లో, అడుగుల్లో అడుగులు వేసిన వాడిగా మీకు అండగా ఉంటానని అన్నారు. ముంపు గ్రామాల్లో రాబోవు రోజుల్లో పరిశ్రమలు తీసుకువచ్చిందకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

# గ్రామ బిజెపి పార్టీ బూత్ కమిటీ ఎన్నిక



ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:

గంగాధర మండలం చర్లపల్లి ఆర్ గ్రామంలో బీజేపీ పార్టీ నూతన బూత్ కమిటీని నియమించింది. నూత న బూత్ కమిటీ అధ్యక్షునిగా అమిరిశెట్టి అజయ్‌ని మండల బిజెపి ఎన్నికల ఇన్చార్జి వసుదేవరెడ్డి గారి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్య క్రమంలో చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ జిల్లా నాయకులు ఎట్టపు కనకయ్య, పుల్కాం లక్ష్మన్, రెండ్ల శ్రీనివాస్ ,శేషిధర్ రెడ్డి, ప్రశాంత్ వినయ్ సాగ ర్, అక్ష్యయ్ అజయ్‌లు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అజయ్ మాట్లాడుతూ నాకు ఈ అవ కాశం ఇచ్చిన బీజేపీ మండల శాఖకీ సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పినాడు

# జీవో నెంబర్ 29 రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలి

- ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అన్యాయం
- జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్



ఇటీవల తీసుకొచ్చిన జీవో 29 ను రాష్ట్ర ప్రభుత్వం పునర్ సమీక్షించాలని ఉద్యోగ నియమకాల్లో ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య అన్నారు. మండల కేంద్రమైన తిమ్మాపుర్ లో జాతీయ మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య పాల్గొని మాట్లాడుతూ జీవో నెంబర్ 29వ ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 100 ఉద్యోగాలు ఉంటే 50 ఉద్యోగాలు ఫస్ట్ మెరిట్ లిస్ట్ ద్వారా తీయడం జరుగుతుందని అన్నారు. మిగతా 50 లో ఎస్సీలకు 16 శాతం ఎస్టీలకు 11% బీసీలకు 25% పద్ధతుల్లో ఉద్యోగ నియమకాలు నియమించవారని పేర్కొన్నారు. ప్రస్తుతం జీవో నెంబర్ 29ను తేవడం ద్వారా మొదటి యాభై లో పదిమంది ఎస్సీలకు ఉద్యోగాలు వచ్చాయి అనుకుంటే, ఆ పది ఉద్యోగాలు వదిలి మిగతా ఆరు ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. మెరిట్ ద్వారా ఉద్యోగం వస్తే ఓపెన్ కాంపిటీషన్లో వదిలేయాలన్నారు. కానీ పదిమంది లెక్కకు తీసుకోవడం వల్ల ఆరుగురు ఎస్సీలను తీసుకొని 16% కోట అయిపోయిందని అంటున్నారని తెలియజేశారు. దీనివలన మరో పదిమంది దళిత విద్యార్థులకు నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఉద్యోగ నియామకాల్లో అన్యాయం జరుగుతుంది కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునర సమీక్షించి రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు..

# రాజన్న సన్నిధిలో శనివారం భక్తుల సందడి



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం సెలవు దినం నేపథ్యంలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. దీంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. ముందుగా ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన భక్తజనం స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కులతో కుంకుమార్చన పూజలు స్వామి వారికి సమర్పించి సేవలో తరించారు. స్వామి వారి ధర్మ దర్శనంలో ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు.

## రాజన్న సేవలో ఆదాయ పన్ను శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని ఇన్కమ్ టాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) మిథాలీ మధుస్మిత శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనానంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం ఇవ్వగా.. ఆలయ పర్యవేక్షకులు బి. తిరుపతిరావు శేష వస్త్రం అందించి లడ్డు ప్రసాదం ఇచ్చారు. వీరి వెంట ప్రోటోకాల్ ఏఈఓ అశోక్ ఉన్నారు.

## కబడ్డీ పోటీలను ప్రారంభించిన వేములవాడ ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ రూరల్

వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను వేములవాడ ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు, మరియు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సంపత్ రావు, బిజెపి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి డా.చెన్నమనేని వికాస్ గారు గారితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మాట్లాడుతూ.. యువత మత్తు, మందుకు బానిసలు కాకుండా, ఆటలు ఆడటం అలవాటు చేసుకోవాలని, సూచించారు. ఈ పోటిలను నిర్వహిస్తున్న చైతన్య యూత్ క్లబ్ నిర్వాహకులను అభినందించారు.

# రాజన్న ఆలయ ధర్మగుండంలో చక్రస్నానం

ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో నేడు ఆరట్టు మహెూత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం5:30 నిమిషాలకు స్వామివారికి అభిషేకం, ఉదయం 7 గంటలకు గజ





గౌరివ్రతాన్ని అయ్యప్ప దేవాలయ అధ్యక్షులు కొండ దేవయ్య కుటుంబ సమేతంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు అశ్వవాహనంపై పురవీధులగుండా స్వామి వారి ఊరేగింపు చేశారు. మధ్యాహ్నం ఒంటి గంటకు వేములవాడ రాజన్న ఆలయ ధర్మగుండంలో చక్రస్నానం చేశారు.

# సాంఘిక సంక్షేమ ప్రతిభ కళాశాల(సిఓఇ)లో కామన్ డైట్ మెనూ ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలో పేద విద్యార్థులకు పోషక పౌష్టిక ఆహారం అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆద్వర్యం లో పెంచిన మెస్ ఛార్జీల ప్రకారం కొత్త డైట్ మెనూ ప్రారంభించారు నూతన మెనూ ప్రకారం వారం వారం విద్యార్థిని విద్యార్థులకు మెనులో రుచికరమైన నాణ్యమైన పౌష్టికాహారం అందేల రూపొందించారు. సాంఘిక సంక్షేమ ప్రతిభ కళాశాల (సిఓఇ) అలుగునూర్ యందు శనివారం నాడు కొత్త డైట్ మెనూ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల సమక్షం లో న్యూ మెనూను కళాశాలలో ఎంపీఓ ఏ.సురేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. వీరితో పాటు ప్రిన్సిపాల్ కే.శ్రీనివాస్ రెడ్డి, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ కే.శ్రీనివాస్ రెడ్డితో కలిసి





ఎంపీవో సురేందర్, పేరెంట్స్ కమిటీ సభ్యులు కళాశాల లో విద్యార్థుల వసతి, పరిసరాలను పరిశీలించినారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో 500 వరకు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు వారికి విద్యార్థులతో పాటు మధ్యాహ్నం సహపంక్తి భోజనం నిర్వహించామని తెలిపారు. వెజ్, నాన్ వెజ్ తో రుచికరమైన వంటలు చేయడం జరిగిందని అన్నారు ప్రిన్సిపాల్ ఆద్వర్యంలో పెరిగిన మెస్ చార్జీలపై విద్యార్థుల తల్లింద్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# నూతన మోనును ప్రారంభించిన సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

కరీంనగర్‌లోని జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో నూతన మెనూను కరీంనగర్ సుడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శనివారం రోజున ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా అన్ని గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు గత 8 సంవత్సరాలుగా డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంచక గత ప్రభుత్వం





నిర్లక్ష్యం చేసిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మంచి పౌష్టికాహారంతో పాటు కాస్మెటిక్స్ అందించాలని 40% డైట్ కాస్మెటిక్ పెంచిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్కు దక్కిందని తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి అనంతరం విద్యార్థులను ఆయన అభినందించారు పిల్లలకు మంచి భవిష్యత్తు అందించడానికి ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టింది కాబట్టి ముఖ్యమంత్రి మరియు మంత్రివర్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి పాఠశాల ప్రిన్సిపల్ కట్ట వేణుగోపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- ఎమ్మెల్యేను కోరిన మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేని పోచయ్య ముదిరాజ్



(ప్రజాభూమి, బెజ్జంకి)

బెజ్జంకి మండలంలోని పలు అభివృద్ధి పనులు,ప్రధాన సమస్యలపై శనివారం ఎల్ఎండి కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణను బెజ్జంకి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేని పోచయ్య ముదిరాజ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐలేని శ్రీనివాస్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,ఆర్టీఐ చైర్మన్ రాసూరి మల్లికార్జున్,మాజీ ఎఎంసి డైరెక్టర్ మిట్టపల్లి చెన్నారెడ్డి తదితరులు కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ సానుకూలంగా స్పందించి త్వరితగతిన పనులు చేసి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని అక్కరవేని పోచయ్య ముదిరాజ్ తెలిపారు.

## మూఢనమ్మకాలకు చెక్

- గూడెం గ్రామంలో పోలీసుల అవగాహన కార్యక్రమం



(ప్రజాభూమి,బెజ్జంకి)

బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని గూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి బెజ్జంకి పోలీసులు,పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది మాట్లాడుతూ మూఢనమ్మకాల వల్ల కుటుంబాల మధ్య విభేదాలు,ఆర్థిక మరియు మానసిక నష్టాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలకు డాక్టర్లను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని,అనవసర అనుమానాలతో పగలు పెంచుకోవడం మంచిదికాదని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలోని సమస్యలను కుల పెద్దలు లేదా పోలీసుల సహకారంతో పరిష్కరించుకోవాలని సూచించారు. అదేవిధంగా, సెల్ఫోన్ వినియోగం,ఆన్లైన్ లావాదేవీలలో జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం,రోడ్డు ప్రమాదాలు,సామాజిక రుగ్మతల ప్రమాదాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి సభ్యురాలు మరియు సిద్దిపేట పోలీస్ కళా బృందం బాలు,రాజు,తిరుమల తదితరులు నాటకాలు మరియు పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు,ప్రజాప్రతినిధులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీ పాఠశాలలకు బాంబు బెదిరింపులు

- ఆందోళన చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు



న్యూఢిల్లీ,ప్రజాభూమి

దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. శుక్రవారం దాదాపు 30 పాఠశాలలకు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం ఉదయం కూడా పలు స్కూళ్లకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ఆర్కేపురం, వసంత్ కుంజ్ ప్రాంతాల్లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సహా పలు పాఠశాలలు బెదిరింపులు వచ్చాయి. శనివారం ఉదయం 6:12 గంటల ప్రాంతంలో బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో అప్రమత్తమైన ఆయా పాఠశాలల యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు పాఠశాలల వద్దకు చేరుకొని విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో పాఠశాలల ఆవరణల్లో తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ లభించలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. కాగా, స్కూళ్లలో బాంబులు ఉన్నాయంటూ బెదిరింపులు రావడంతో ఈ వారంలో ఇది మూడోసారి కావడం గమనార్హం. వరుస బెదిరింపులతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

## రైలు మీదినుంచి వెళ్లినా బతికిపోయాడు

రాయదుర్గం,ప్రజాభూమి

రాయదుర్గం పట్టణానికి చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి చావబోయి.. బతికిపోయాడు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలుడు మంగళవారం అర్ధరాత్రి స్థానిక రైల్వేస్టేషన్ వద్దకు వెళ్లాడు. స్టేషన్కు కూతవేటు దూరంలో రైలు పట్టాలపై పడుకున్నాడు. బళ్లారి వైపు నుంచి గూడ్స్ రైలు వస్తుండటంతో ఆత్మహత్యకు సిద్ధమయ్యాడు. లోకో పైలెట్ గమనించి హారన్ కొట్టినా అలాగే రైలు పట్టాల నడుమ విద్యార్థి ఉండిపోయాడు. కానీ రైలు సమీపించగానే లేచి పట్టాల మధ్యలో పడుకున్నాడు. రైలు ముందుకు సాగిపోయింది. బాలుడు చనిపోయి ఉంటాడని భావించిన లోకో పైలెట్.. రైల్వేపోలీసులకు సమాచారం ఇచ్చారు. లొకేషన్ను షేర్ చేశారు. దీంతో పట్టాలను తనిఖీ చేసేందుకు గార్డ్ వాహనంలో గ్యాంగ్మెన్ వచ్చారు. అప్పటికి ఆ విద్యార్థి పట్టాలపై పడుకుని కనిపించారు. వెంటనే పట్టుకుని ఓబుళాపురం రైల్వేస్టేషన్లో అప్పగించారు. సిబ్బంది డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కుటుంబ సభ్యులను పిలిపించి, కౌన్సెలింగ్ ఇచ్చి, విద్యార్థిని అప్పగించారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే సర్కార్ లక్ష్యం

- ఆహార కల్తీకి అవకాశం ఇవ్వం
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్



విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మానకొండూర్ మండలం దేవంపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలలో నూతనంగా కామన్ డైట్ మెనూ అమలు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కామన్ డైట్ మెను రూపొందించి ఇవాళ్టి నుంచి అమలు పరుస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక డైట్, కాస్మెటిక్ చార్జీల 40 శాతం మేరకు పెంచడం జరిగిందన్నారు. దీనివల్ల రాష్ట్రంలోని దాదాపు 8 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం పొందుతున్నారని ఆయన



పేర్కొన్నారు. మెస్ చార్జీలు, కాస్మొటిక్ బిల్లుల పెంపు విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరడం, ఆ మేరకు సీఎం సానుకూలంగా స్పందిస్తూ మెస్ చార్జీలను పెంచిన విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశించినంత లేనప్పటికీ ప్రభుత్వం సంవత్సరానికి 470 కోట్ల రూపాయల అదనపు ఆర్థిక భారాన్ని భరింతాల్సి వస్తున్నదని ఆయన చేశారు. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్వీర్యం చేసిన విద్యావ్యవస్థను గాఢిలో పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నారన్నారు. విద్యార్థుల వసతి గృహాలు, అద్దె భవనాల సమస్యలే కాకుండా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని ఎమ్మెల్యే చెప్పారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. ఎంతోమంది ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు నేడు రాష్ట్రంలో, దేశంలో ఉన్నత స్థానాల్లో ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని తాను కూడా ఈ స్థాయికి వచ్చానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మంచి పోషకాహారాన్ని అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం విద్యార్థుల డైట్ మెనూ మార్చిందన్నారు. ప్రభుత్వం డైట్ మెనూలో నిర్ణయించిన మేరకు విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని, అల్పాహారాన్ని అందించాల్సిన బాధ్యత వాటి యాజమాన్యాలదేనని స్పష్టం చేశారు. సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలపై విద్యార్థుల తల్లిదండ్రులు అపోహాలు వీడాలని కలెక్టర్ కోరారు. మంచి ఆహారాన్ని అందిందించే విషయంలో కల్తీ, కలుషితం కాకుండా



ఉండేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకున్నదని ఆమె గుర్తు చేశారు. గతంలో పిల్లలకు అందించే మెనూ ఏంటో కూడా తెలియకుండా పోయిందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం అందరికీ కనబడే విధంగా మెనూ పట్టిక తయారు చేసిందన్నారు. తమ పిల్లలకు ఆహారం విషయంలోఎటువంటి ఇబ్బందులు కలిగినా తల్లిదండ్రులు అధికారుల దృష్టికి తీసుకు రావాలని కోరారు. కార్యక్రమానికి ముందు విద్యార్థులు నిర్వహించిన విన్యాసాల ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది. కార్యక్రమానంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్డీవో శ్రీధర్,మార్కెట్ చైర్మన్ ఓదెలు ఎంఇఓ మధుసూదన్, గురుకుల ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం తదితరులు భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న, పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, కోంద్ర సురేశ్, టేకుమల్ల అంజయ్య, సాయిరి దేవయ్య, దేవేంద్ర, వీరస్వామి, వరహాల చారి, జేడీ శ్యాంసుందర్, మాతంగి సహదేవ్, కనుకం కుమార్, వీరస్వామి, నాగిశెట్టి రాజయ్య, నాగిరెడ్డి,తోట శ్రీనివాస్, మందల బక్కారెడ్డి,గుడాల మహేందర్, కనుకం అశోక్, కనకం కుమార్, కొమురయ్య, రేణికుంట బాబు, సంతోష్, సుబాష్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కొత్త కామన్ డైట్ మెనూను ప్రారంభించిన ఐఎఫ్ఎస్ డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయము బాలికల ఎల్ ఎం డి కాలనీ తిమ్మాపూర్ నందు శనివారం రోజున కొత్త కామన్ డైట్ మెనూని లాంచ్ చేయడానికి ఐఎఫ్ఎస్ డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ సిద్ధార్థ విక్రమ్ సింగ్ ముఖ్య






అతిథిగా పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల ప్రగతి పాఠశాల భవనము మరియు విద్యార్థులకు కల్పిస్తున్న వసతి భోజన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు పాఠశాలలోని గదులను పరిశీలించి అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విజయ్ కుమార్ ఎంపీడీవో విజయ్ కుమార్ మరియు ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## నా ముందస్తు బెయిల్ను హైకోర్టు తిరస్కరించలేదు

హైదరాబాద్, ప్రజాభూమి

సీనియర్ నటుడు మోహన్బాబు మరోసారి ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. "ప్రస్తుతం నేను మా ఇంట్లో వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్నాను. నా ముందస్తు బెయిల్ను తిరస్కరించలేదు. వాస్తవాలను మాత్రమే బయటపెట్టాలని మీడియాను కోరుతున్నాను." అని మోహన్బాబు తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్లో పోలీసులు అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించిందని వార్తలు వచ్చాయి. తాజాగా మోహన్బాబు తన పోస్ట్లో ఈ వార్తల్లో నిజం లేదని ఖండించారు. మరోవైపు ఈ కేసులో ఫిర్యాదుదారు ఎం.రంజిత్కుమార్కు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి కౌంటరు దాఖలు చేయాలని పోలీసులను ఆదేశిస్తూ విచారణను ఈనెల 19వ తేదీకి వాయిదా వేసినట్లు సమాచారం. ఈ కేసు మొత్తం నేపథ్యం విలేకరిపై దాడి కేసులో మోహన్బాబుకు ఊరట లభించలేదని వార్తలు వచ్చాయి. వారం రోజుల క్రితం హైదరాబాద్లోని జల్పల్లిలో సినీనటుడు మోహన్ బాబు, మనోజ్ కుమార్ మధ్య వివాదం చెలరేగింది. ఈ క్రమంలో మంగళవారం రాత్రి మోహన్బాబు నివాసం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. తెలంగాణ అదనపు డీజీపీని కలిసిన అనంతరం మనోజ్ దంపతులు మోహన్ బాబు నివాసానికి చేరుకోగా.. అక్కడి సెక్యూరిటీ సిబ్బంది గేట్లను తెరవలేదు. దీంతో ఆగ్రహానికి లోనైన మంచు మనోజ్ గేట్లను తోసుకుంటూ లోపలికి ప్రవేశించారు. మంచు మనోజ్తో పాటు అక్కడే ఉన్న మీడియా ఆయనతో పాటు లోపలికి వెళ్లింది. ఈ ఉద్రిక్తతల నడుమ



మోహన్బాబు తీవ్ర అసహనానికి లోనయ్యారు. ఈక్రమంలో అక్కడే ఉన్న మీడియా ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేసి.. కొందరిపై ఆయన చేయి చేసుకున్నారు. ఈ ఘటనలో ఓ జర్నలిస్ట్కు గాయం అయింది. దీంతో మోహన్ బాబుపై హత్యాయత్నం కేసును పోలీసులు నమోదు చేశారు. అనంతరం జరిగిన పరిణామాల్లో మంచు మనోజ్, మంచు విష్ణు బాడీగార్డుల మధ్య వివాదం జరిగింది. పరస్పరం ఒకరిని ఒకరు తోసుకుంటూ కాస్త ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తాయి. గేట్లు తోసుకుంటూ లోపలికి వెళ్లిన మనోజ్ లోపలినుంచి చొక్కా చిరిగి బయటకు వచ్చారు. వీరి కుటుంబ కలహాలపై పోలీసు శాఖ సీరియస్ అయింది. మంచు మనోజ్, మంచు విష్ణులను పిలిపించి రాచకొండ సీపీ విచారణ చేశారు. మంచు మోహన్బాబుకు నోటీసులు ఇచ్చినా ఆరోగ్య బాగోపోవడంతో గచ్చిబౌలిలోని ఆసుపత్రిలో చికిత్సకు వెళ్లారు. దీంతో ఆయన విచారణకు హాజరు కాలేదు. అనంతరం పోలీసులు అరెస్టు కాకుండా హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ను మోహన్బాబు దాఖలు చేశారు.

## మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం



(ప్రజాభూమి, బెజ్జంకి)

మండలంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలోఏఎంసీ చైర్మన్ పులిక్రిష్ణ అధ్యక్షతన శనివారం మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించి,మార్కెట్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కార్యదర్శి వెంకటయ్య, వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లు పులి సంతోష్,మచ్చ కుమార్, పుల్ల పోచయ్య,నల్ల చంద్రారెడ్డి,మాతంగి అనిల్,బోనాల మల్లేశం,నర్సయ్య, కనుకయ్య,చాడ మౌనిక సతీష్ రెడ్డి,కృష్ణారావు,వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన వసతుల కల్పనకు చర్యలు

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్




(ప్రజాభూమి, బెజ్జంకి)

బెజ్జంకి మండలంలోని పాపయ్యపల్లి నుండి ఎక్క చెరువుకు వెళ్లే మార్గం రైతులకు ఇబ్బందికరంగా మారడంతో,సమస్యను మానకొండూరు శాసన సభ్యులు కవ్వంపెల్లి సత్యనారాయణ ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. అనంతరం డబుల్ బెడ్రూమ్ కాలనీలో ఉన్న మంచినీటి కొరత,వీధి దీపాల మరమ్మతులు,సెప్టిక్ ట్యాంక్ సమస్యలపై ఎమ్మెల్యే స్పందించి,సమస్యలను నెలరోజుల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,కిసాన్ సెల్ అధ్యక్షులు రోడ్డ మల్లేశం,ఇస్కిల్ల ఐలయ్య,బోనగం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

# విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు దేశానికే తెలంగాణ రోల్ మోడల్

- తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు విద్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి
- విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని డైట్ చార్జీలు పెంచిన సీఎం రేవంత్ రెడ్డి
- 10 ఏళ్లలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం
- నియోజకవర్గంలో గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేస్తాము
- విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తే అధికారులపై చర్యలు తప్పవు
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:

తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు అని,విద్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిన సందర్భంగా గంగాధర మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల, మధురానగర్ లోని బాలికల గురుకుల పాఠశాల, మైనారిటీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్స్ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా హాజరై నూతన మెను ను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గది లోనే ప్రారంభమవుతుందని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకుంటూ భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని,విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎవరు ఊహించని విధంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం 40% డైట్ చార్జీలను పెంచిందని అన్నారు. 3వ తరగతి నుండి 7వ తరగతి వరకు 950 నుండి 1,350 రూపాయలకు, 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు 1,100 నుండి 1,740 రూపాయలకు, ఇంటర్మీడియట్ నుండి




పీజీ వరకు చదువుతున్న విద్యార్థులకు గతంలో 1500 ఉంటే 2,100 వరకు డైట్ చార్జీలను ప్రభుత్వం పెంచిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్య, పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసింది. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 ఏళ్లలో ఆచరించి చూపించలేకపోయారని ఎమ్మెల్యే విమర్శించారు. రానున్న రోజుల్లో విద్యావ్యవస్థలో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందని, విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే విధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేట్ స్కూల్ లను ప్రారంభించుకోబోతున్నాం అని ఎంఎల్ఏ అన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో చొప్పదండి నియోజకవర్గం లో కూడా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ప్రారంభిస్తాం అని తెలిపారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేస్తా, అధికారులు విద్యార్థులను సొంత బిడ్డల్లా కంటికి రెప్పలా కాపాడుకుంటూ, అభ్యున్నతికి కృషి చేయాలని, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని సంబంధిత శాఖ అధికారులు, పాఠశాల ప్రిన్సిపల్ పైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, గంగాధర మార్కెట్ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర సింగల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, గంగాధర మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీడీవో రామ్ బాక్లు కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య , రామిడి రాజిరెడ్డి, కరీంనగర్ జిల్లా యువజన అధ్యక్షుడు ముత్యం శంకర్, చొప్పదండి నియోజకవర్గ యువజన అధ్యక్షుడు వొడ్నాల యగ్నేష్, పడాల రాజన్న, బుర్గు గంగన్న, కర్ర విద్యాసాగర్ రెడ్డి,జాగిరపు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జమిలి ఎన్నికలకు మా పూర్తి మద్దతు

- ఎన్నికలు జరిగేది 2029లోనే
- నారా చంద్రబాబునాయుడు



అమరావతి, ప్రజాభూమి

దేశంలో జమిలి ఎన్నికలపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. జమిలి అమల్లోకి వచ్చినా, ఎన్నికలు జరిగేది 2029లోనేనని స్పష్టం చేశారు. విజయవాడలో శనివారం చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఒక దేశం, ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే మా మద్దతు ప్రకటించామని వెల్లడించారు. వైసీపీ పబ్బం గడుపుకోవడానికి ఏదిపడితే అది మాట్లాడుతుందని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రజల్లో ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయారని విమర్శించారు. వైసీపీ చేసే నాటకాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు.రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతుందని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వర్సిటీలు, కళాశాలలు, పాఠశాలలో పాటు ప్రతిచోటా చర్చ జరగాలని కోరారు. విజన్ 2020 సాకారమైన తీరును నేటితరం తెలుసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర 2047 ఒకరోజు కోసం పెట్టి వదిలేసేది కాదని అన్నారు. భవిష్యత్ తరాల బాగుకోసం చేసే ప్రయత్నంలో అందరి భాగస్వామ్యం కావాలని, రేపటి తరం భవిష్యత్తు కోసమే విజన్ 2047అని తెలిపారు. సాగునీటి సంఘాలు, సహకార, ఇతరాత్ర ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని వెల్లడించారు.

# డిమాండ్ల సాధన కోసం రైతుల ఉద్యమబాట

- చలో ఢిల్లీ మార్చ్‌కు పిలుపు.. అడ్డుకున్న పోలీసులు



న్యూఢిల్లీ,ప్రజాభూమి

తమ డిమాండ్ల పరిష్కారానికై రైతులు మరోసారి ఉద్యమబాట పట్టారు. ఇవాళ మధ్యాహ్నం 'చలో ఢిల్లీ' మార్చ్‌ను ప్రారంభించారు. కనీస మద్దతు ధర సహా 11 డిమాండ్ల సాధన కోసం 101 మంది రైతులు ఈ మార్చ్‌లో పాల్గొన్నారు. అయితే, రైతులను శంభు సరిహద్దు వద్ద హర్యాణా పోలీసులు అడ్డుకున్నారు. రైతులపై బాష్పవాయువు, జల ఫిరంగులను ప్రయోగించారు. దీంతో సరిహద్దు వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇక రైతుల ఢిల్లీ చలో మార్చ్‌ను అడ్డుకోవడం ఇది మూడోసారి. డిసెంబర్ 6 నుంచి ఢిల్లీ వైపుకు వెళ్లేందుకు రైతులు ప్రయత్నించగా.. ఇప్పటికే ఆ ప్రయత్నాలను రెండుసార్లు పోలీసులు అడ్డుకున్న విషయం తెలిసిందే. దీంతో పోలీసుల తీరుపై రైతులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక రైతుల ఢిల్లీ మార్చ్ నేపథ్యంలో హర్యాణా ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. శనివారం ఉదయం 6 గంటల నుంచి 17వ తేదీ అర్ధరాత్రి వరకూ సేవలు నిలిపివేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. తాము పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కావాలని రైతులు ప్రధానంగా కోరుతున్నారు. రుణ మాఫీ చేయాలని, రైతులు, రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలని, విద్యుత్ చార్జీలు పెంచరాదని, రైతులపై పెట్టిన పోలీస్ కేసులు ఎత్తివేయాలని, 2021 లఖింపూర్ ఖీరి బాధితులకు న్యాయం చేయాలని, భూ సేకరణ చట్టం 2013ను పునరుద్ధరించాలని, ఆందోళనలో మరణించిన రైతుల కుటుంబాలకు నష్టపరిహారం అందజేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# మైనార్టీల పట్ల ఎటువంటి వివక్ష లేదు

- వారి అభివృద్ధికి అన్ని రకాల చర్యలు
- కేంద్రమంత్రి కిరణ్‌రిజిజు



న్యూఢిల్లీ, ప్రజాభూమి

మైనార్టీల పట్ల ఎటువంటి వివక్ష ప్రదర్శించడం లేదని, వారి అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. లోక్‌సభలో రాజ్యాంగంపై జరుగుతున్న చర్చలో మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించడం జరిగిందన్నారు. ఫ్రాన్స్, స్పెయిన్, ఇండోనేషియా లాంటి దేశాల్లో ఉన్న ముస్లింలతో పోలిస్తే, భారత్‌లో ముస్లింలు బెటర్‌గా ఉన్నట్లు చెప్పారు. అందుకే పొరుగు దేశాల్లో ఉంటున్న ముస్లింలు కూడా ఆశ్రయం కోరుతున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. ఇతర దేశాల్లో మైనార్టీలకు కల్పిస్తున్న ఓటింగ్ హక్కుల గురించి కూడా మంత్రి రిజిజు తెలిపారు. దేశం గురించి మాట్లాడే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, ఎందుకంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారత ఇమేజ్‌పై ప్రభావం పడే అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్నారు. తమ హక్కులను కాపాడుకునేందుకు మైనార్టీలకు న్యాయరక్షణ కల్పిస్తోందని మంత్రి రిజిజు తెలిపారు. ప్రజాస్వామ్య రంగంలో భారత్‌తో ఏ దేశాన్ని కూడా పోల్చలేమన్నారు. దేశ ఆర్థిక ప్రగతిలో చాలా గ్యాప్‌లు ఉన్నాయని, అందుకే ప్రధాని మోదీ వికసిత్ భారత్ నినాదాన్ని ఇచ్చినట్లు వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని ఏళ్లు గడుస్తున్నా.. భారత్‌ను అభివృద్ధి దేశంగా ఎందుకు మార్చలేకపోయారని అడిగారు.

# నేనెక్కడికీ పారిపోలేదు

- అసత్య వార్తాలపై స్పందించిన మోహన్‌బాబు



హైదరాబాద్,ప్రజాభూమి

మంచు మోహన్ బాబు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. జర్నలిస్టుపై దాడి ఘటనకు సంబంధించి హత్యాయత్నం కేసులో స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసేందుకు పోలీసులు ప్రయత్నించగా మోహన్ బాబు కనిపించలేదని సదరు కథనాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో అజ్ఞాతం వార్తలపై మోహన్ బాబు స్పందించారు. తాను ఎక్కడికీ పారిపోలేదని.. ఇంట్లోనే వైద్య సంరక్షణలో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నా ముందస్తు బెయిల్ తిరస్కరించినట్లు వార్తలు వస్తున్నాయి. అందులో ఎలాంటి నిజం లేదు. నేను ఎక్కడికీ పారిపోలేదు. ప్రస్తుతం ఇంట్లో వైద్య సంరక్షణలో ఉన్నాను. వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు వార్తలు రాయొద్దని మీడియాను కోరుతున్నాను' అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.

# జైపూర్ జిల్లాలో స్నేహితుల మధ్య తలెత్తిన చిన్న వివాదం

- యువకుడిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన స్నేహితులు..!

జైపూర్, ప్రజాభూమి

రాజస్థాన్‌లో దారుణం వెలుగుచూసింది. జైపూర్ జిల్లాలో స్నేహితుల మధ్య తలెత్తిన చిన్న వివాదం ఓ యువకుడి ప్రాణాలను బలిగొంది. ఈ సంఘటన గురువారం (డిసెంబర్ 12) సాయంత్రం 7 గంటల సమయంలో బగ్రు పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంసింగ్‌పురా గ్రామంలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.బెగుసరాయ్ రోడ్‌లోని నిర్జన ప్రదేశంలో కూర్చున్న కొంతమంది యువకుల మధ్య ఏదో సమస్యపై గొడవ ప్రారంభమైంది. వివాదం తీవ్ర స్థాయికి చేరుకుంది. దీంతో ఓ యువ కుడపై తోటి స్నేహితులే పెట్రోల్ పోసి సజీవ దహనం చేశారు. మంటల్లో యువకుడు కేకలు వేయడం గమనించిన చుట్టుపక్కల వారు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, 108 అంబులెన్స్ సంఘటనా స్థలానికి చేరుకుంది. అయితే అప్పటికే యువకుడు తీవ్రంగా కాలిపోయాడు. గాయపడిన యువకుడిని ఎస్ఎంఎస్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు అధికారి డీసీపీ అమిత్ బుదానియా, ఏసీపీ హేమేంద్ర శర్మ, థానదికారి మోతీలాల్ శర్మ విచారణ ప్రారంభించారు. ఘటనా స్థలంలో ఎఫ్ఎస్ఎల్ బృందం ఆధారాలు సేకరించింది. మృతుడు





రాకేష్ గుర్జార్‌గా పోలీసులు గుర్తించారు. అతని తండ్రి మోహర్ సింగ్ గుర్జార్ బగ్రు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. గురువారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో రాకేశ్ స్నేహితులు మనోజ్ కుమావత్, హరిమోహన్ మీనా అతడిని ఇంటి నుంచి తీసుకెళ్లారు. సాయంత్రం రాకేశ్‌పై పెట్రోల్ పోసి తగులబెట్టినట్లు కుటుంబసభ్యులకు సమాచారం అందింది. రాకేష్ సహచరులలో ఒకరు ఈ ఘటనను వీడియో తీశారని మోహర్ సింగ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వీడియోలో, చనిపోయే ముందు, మనోజ్ కుమావత్, హరిమోహన్ మీనా కలిసి తనను కాల్చారని రాకేశ్ ఆరోపించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుల కోసం గాలిస్తున్నారు. అయితే ఈ ఘటనపై పోలీసులు ఇంకా ఎలాంటి అధికారిక సమాచారాన్ని వెల్లడించలేదు. మృతుని మృతదేహానికి మెడికల్ బోర్డు నుంచి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. నిందితులను పట్టుకుని కేసును లోతుగా విచారించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

# ఏపీలో దూసుకోస్తున్న అల్పపీడనం

- పలు జిల్లాల్లో గజగజలాడిస్తోన్న చలి

అమరావతి, ప్రజాభూమి

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఆదివారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఆ తర్వాత అల్పపీడనం మరింత బలపడి తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశం ఉంది. మరోవైపు రెండు తెలుగు రాష్ట్రాలను చలి చంపేస్తుంది. సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి ఉష్ణోగ్రతలు. పొగమంచు ప్రభావం విమాన రాకపోకలపై తీవ్రంగా పడుతుంది.. రెండో రోజూ పలు విమానాలు ఆలస్యమయ్యాయి. ఇటీవలే బంగాళాఖాతంలో అల్పడానికి తమిళనాడుతో పాటు రాయలసీమ దక్షిణ కోస్తా తీవ్రంగా వర్షాలు కురిసాయి. ఆయా ప్రాంతాల్లో పంటలకు కూడా నష్టం వాటిలో ఉంది. ఆ ప్రభావం నుంచి కాస్త ఊపిరి పీల్చుకునేలోపే.. మరో అల్పపీడనం ఉపద్రవం ముంచుకొస్తుంది. దక్షిణ అండమాన్ పరిసర ప్రాంతాలపై ఉపలతల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఆదివారం నాటికి ఆగ్నేయ



బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఇది తదుపరి రెండు రోజుల్లో మరింత బలపడి పశ్చిమ వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉంది. ఈ అల్పపీడనం కూడా తమిళనాడు తీరం వైపే కదిలే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఏపీ, యానాంలపై ఈశాన్య తూర్పు గాలుల ప్రభావం కనిపిస్తోంది. శనివారం నుంచి మూడు రోజులపాటు దక్షిణ కోస్తా, రాయలసీమలో తేలికనుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉత్తర కోస్తాలో ఎల్లుండి నుంచి వస్తారు వర్షం ప్రభావం కనిపిస్తుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఇక రెండు తెలుగు రాష్ట్రాలను చలి చంపేస్తుంది. గజగజ వణికిస్తోంది. పగటిపూట ఉష్ణోగ్రతలో క్రమంగా పడిపోతున్నాయి. కొన్నిచోట్ల సింగల్ డిజిట్‌కు పడిపోతున్నాయి ఉష్ణోగ్రతలు. అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలో భారీగా చలి తీవ్రత కనిపిస్తోంది. దట్టంగా పొగమంచు కురుస్తోంది. మినుములూరులో 8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. పాడేరు, అరకులలో 10 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు అవ్వగా.. చింతపల్లి 12.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఎముకలు కొరికే చలిలో గిరిజనులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. చలిమంటలు వేసుకొని ఉపశమనం పొందుతున్నారు. మరోవైపు కూల్ క్లైమేట్‌ను ఆస్వాదించేందుకు పాడేరు ఏజెన్సీకి భారీగా తరలి వెళుతున్నారు పర్యాటకులు. విశాఖ ఎయిర్ పోర్ట్‌పై పొగ మంచు ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. రెండో రోజు కూడా వరుసగా విమానాల రాకపోకలపై ప్రభావం పడింది. విజిబిలిటీ సరిగా లేక శనివారం ఉదయం మూడు ఇండిగో, ఒక ఎయిర్ ఇండియా విమానం ఆలస్యమైంది. విజిబులిటీ సరిగా లేక ఐదు విమానాలు ఆలస్యమాయ్యాయి. బెంగుళూరు విశాఖ, హైదరాబాద్ విశాఖ, చెన్నై విశాఖ, ఢిల్లీ విశాఖ నాలుగు ఇండిగో విమానాలతో పాటు ఢిల్లీ విశాఖ మరో ఎయిర్ ఇండియా విమానం ఆలస్యమైంది.

## కొడుకు మరణవార్త విని కుప్పకూలిన తల్లి

హైదరాబాద్,ప్రజాభూమి

కొడుకు మరణ వార్త విన్న ఓ తల్లి తల్లడిల్లింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలతో పోరాడుతున్న కొడుకు ఎప్పటికైనా తిరిగొచ్చి అమ్మా.. అంటూ నోరార పిలుస్తాడని ఆశగా ఎదురు చూసింది. కానీ ఆమెకు తీవ్ర నిరుత్సాహమే మిగిలింది. మరణశయ్యపై కొడుకు మృతి చెందాడనే విషయం తెలియగానే తల్లి కూడా కొడుకు శవం పక్కనే కుప్పకూలి మరణించింది. ఈ విషాద ఘటన వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని లింగంపల్లిలో జరిగింది. వివరాల్లోకెళ్తే.. లింగంపల్లికి చెందిన మ్యాకల శ్రీశైలం (34) అనే వ్యక్తి గత నెల 24న పురుగులమందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. అతను ఒక వీడియోలో తన చావుకు కారణం వివరించాడు. లింగంపల్లికి చెందిన బాల్‌రాజ్, లక్ష్మణ్, రాములు కలిసి భూ తగాదాలతో తనను వేధిస్తున్నారని అంతకు ముందే సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. అనంతరం ఆత్మహత్యకు పాల్పడగా.. కుటుంబ సభ్యులు హుటాహుటీన ఆస్పత్రికి తరలించారు. శ్రీశైలం చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. శ్రీశైలం మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే అతని తల్లి వెంకటమ్మ (52) కూడా కొడుకు శవం వద్ద కుప్పకూలి మృతి చెందింది. అక్కడున్నవారు చూస్తుండగానే ఆమె ప్రాణాలు విడిచింది. దీంతో తల్లీ కొడుకుల అంత్యక్రియలను గ్రామస్థులు ఒకేసారి నిర్వహించారు. శ్రీశైలం ఆత్మహత్యకు కారణమైన బాల్‌రాజ్, లక్ష్మణ్, రామును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిపై కేసు నమోదు చేసి, శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. బాల్‌రాజ్, లక్ష్మణ్ రాములును పోలీసులు పరిగి సబ్‌జైలుకు పంపించారు.

## దువ్వాడ శ్రీను చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

### - త్వరలో అరెస్ట్‌కు రంగం సిద్ధం

అమరావతి, ప్రజాభూమి



సామాజిక మాధ్యమాల్లో వివాదాస్పద వ్యాఖ్యాలు చేసిన వారిపై వరసగా కేసులు నమోదు అవుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే.. గత ప్రభుత్వ హయంలో కూటమి నేతలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన చాలా మందిపై కేసులు నమోదయ్యాయి. వారిలో కొంతమంది అరెస్టై.. ఊచలు సైతం లెక్కిస్తున్నారు. ఇప్పుడు ఆ జాబితాలో వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ చేరారు. తాజాగా ఆయనపై సోషల్ మీడియాలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారనే కేసు నమోదు కాగా.. పోలీసులు ఆయన ఇంటికి వెళ్లి నోటీసులు అందజేశారు. దువ్వాడ శ్రీనివాస్, మాధురీలు గతంలో పవన్ కళ్యాణ్ కు వ్యతిరేకంగా చాలాసార్లు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. పవన్ కళ్యాణ్.. వ్యక్తిగత, రాజకీయ జీవితానికి సంబంధించిన అంశాలపై విమర్శలు గుప్పించారు. దాంతో.. పవన్ అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయ్యింది. అందులో భాగంగానే.. తమ నేతపై దువ్వాడ శ్రీనివాస్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ టెక్కలి నియోజకవర్గ జనసేనా నాయకుడు కణితి కిరణ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన నాయకుడిపై చేసిన వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలని కోరారు. దాంతో.. కేసు నమోదు చేసిన పోలీసులు.. తాజాగా 41 ఏ నోటీసులు జారీ చేశారు. విచారణకు హాజరుకావాలని సూచించారు. పోలీసు నోటీసులు అందుకున్న తర్వాత దువ్వాడ శ్రీనివాస్, మాధురీలు సోషల్ మీడియాలో ప్రత్యేక వీడియో విడుదల చేశారు. తాము రెండేళ్ల క్రితం చేసిన వ్యాఖ్యలపై ఇప్పుడు కేసులు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. తనను గతంలో జనసేనా నేతలు అనేక మార్లు బెదిరించారని, సోషల్ మీడియాలో విపరీత వ్యాఖ్యలు చేశారని గుర్తుచేసిన దువ్వాడ.. వాటిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనసేన నేతలు, నాయకులు, కార్యకర్తలు ఇష్టారాజ్యంగా మాట్లాడారని వారిపై తన కంప్లైంట్ సంగతేంటని అడిగారు. ఇటీవల మాధురి పై కొందరు దుర్భాషలాడారని, ఆ విషయమై ఆవిడ రెండు పోలీసుల ఫిర్యాదులు అందజేసిందని తెలిపిన దువ్వాడ శ్రీనివాసరావు ఆ కేసుల్లో ఎందుకు ఎవరికి నోటీసులు జారీ చేయలేదని అడిగారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందంటూ వ్యాఖ్యానించారు. తమకు రాజకీయంగా, వ్యక్తిగతంగా తొక్కేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించిన దువ్వాడ శ్రీనివాసరావు.. ఎవరూ తనను ఏం చేయలేరంటూ ధీమా వ్యక్తం చేశారు.తనను అరెస్ట్ చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించిన దువ్వాడ శ్రీనివాసరావు.. ఇప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది పెడితే, రానున్న రోజుల్లో ఇదే పరిస్థితులు పునరావృతం అవుతాయని హెచ్చరించారు. ఎన్ని కేసులు పెట్టినా తాను భయపడే వ్యక్తిని కాదని గుర్తుంచుకోవాలంటూ వ్యాఖ్యానించారు. గత కొన్ని రోజులుగా దువ్వాడ శ్రీనివాస్, మాధురీ లకు జనసేనా శ్రేణులకు మధ్య సోషల్ మీడియాలో విపరీతంగా వాదోపవాదలు జరుగుతున్నాయి. వారిరువురి మధ్య సంబంధాన్ని వివరిస్తూ.. తమని విమర్శించే వాళ్లు ముందుకు పవన్ కళ్యాణ్ కు ప్రశ్నించాలంటూ దువ్వాడ మాధురీ వివాదాన్ని రాజేశారు. అక్కడి నుంచి మొదలైన వివాదం.. క్రమంగా పెరుగుతూ వచ్చింది. తాజాగా కేసు నమోదు వరకు వెళ్లింది.

## రాష్ట్రంలో మధుమేహ రోగుల సంఖ్య

### - దేశంలోనే మూడోస్థానంలో నిలిచిన తెలంగాణ

హైదరాబాద్,ప్రజాభూమి

మధుమేహ రోగుల సంఖ్య విషయంలో తెలంగాణ.. దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనే మూడోస్థానంలో నిలిచింది. మన రాష్ట్రంలో మూడు పదులు పైబడిన వారిలో 14 శాతం మంది షుగర్ పేషంట్స్ ఉన్నారని.. కేంద్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ తాజాగా పార్లమెంట్‌కు ఇచ్చిన నివేదికలో పేర్కొంది. అసంక్రామిక (ఒకరి నుంచి మరొకరికి సోకని) వ్యాధుల (ఎ‌న్‌సీడీ) పోర్టల్ ప్రకారం ఈ ఏడాది నవంబర్ 30 వరకూ అన్ని రాష్ట్రాల్లో నమోదైన డయాబెటిస్ గణాంకాల వివరాలను అందులో వెల్లడించింది. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎమ్)లో ఒక కార్యక్రమమైన ఎన్‌సీడీ స్క్రీనింగ్‌లో భాగంగా 30 ఏళ్లు దాటిన వారికి వైద్య, ఆరోగ్యశాఖ రక్తపోటు, మధుమేహానికి సంబంధించిన పరీక్షలు చేశారు. మొదటి రెండు స్థానాల్లో పంజాబ్, మహారాష్ట్ర ఉన్నాయి. పంజాబ్‌లో 20.51 లక్షల మందికి పరీక్షలు చేయగా.. ఏకంగా 6.73 లక్షల మందికి (32.82 శాతం) మధుమేహం ఉన్నట్టు తేలింది. మహారాష్ట్రలో 2.49 కోట్ల మందికి పరీక్షలు చేయగా.. 40.03 లక్షల మంది (16 శాతం) డయాబెటిస్ బాధితులున్నట్టు వెల్లడైంది. మూడో స్థానంలో తెలంగాణ ఉండగా.. ఆ తర్వాత స్థానాల్లో వరుసగా రాజస్థాన్ (13 శాతం), కర్ణాటక (12 శాతం), మధ్యప్రదేశ్ (11 శాతం) ఉన్నాయి. ఇక చిన్నవైన ఈశాన్యరాష్ట్రాల్లో నాగాలాండ్‌లో 32 శాతం, సిక్కింలో 25 శాతం షుగర్ వ్యాధిగ్రస్తులున్నట్టు ఎన్‌సీడీ లెక్కలు చెబుతున్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లో 55 శాతం కేసులతో పుదుచ్చేరి అగ్రస్థానంలో ఉంది. అక్కడ లక్ష మందికి పరీక్షలు చేయగా అందులో 55 వేలమందికి షుగర్ ఉన్నట్లు తేలింది. అండమాన్ నికోబార్‌లో 23 శాతం మంది మధుమేహులున్నారు. మన దగ్గర పట్టణ, నగర జనాభా ఎక్కువ. తెలంగాణలో 42 శాతం మంది పట్టణాల్లో ఉంటున్నారు. ఉద్యోగులు, వైట్ కాలర్ జాబ్ చేసే వారి సంఖ్యా ఎక్కువే. మనది ధనిక రాష్ట్రం కావడంతో అలవాట్లు కూడా అలాగే మారాయి. చాలామంది ఇంట్లో తినడం మానేసి బయటే ఎక్కువగా తింటున్నారు. దేశంలో ఏ నగరంలోనూ లేని విధంగా మన హైదరాబాద్‌లో రెస్టారెంట్లు, హోటళ్లు అన్నీ కలిపి 72 వేలకు పైగా ఉన్నాయంటే.. పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. జీవనశైలి చాలా మారింది. శారీరక శ్రమ తగ్గింది. వరి అన్నం ఎక్కువగా తినడం, ఒత్తిడితో కూడిన ఉద్యోగాలు, ధూమపానం, మద్యపానం, కొద్ది దూరాలకు కూడా.. నడవడం మానేసి వాహనాలపై వెళ్లడం వంటి అలవాట్లతో మనదగ్గర షుగర్ పేషంట్స్ పెరుగుతున్నారు. 30ల్లోనే డయాబెటిస్ కేసుల సంఖ్య పెరుగుతోంది. 25 ఏళ్లకే ప్రీ-డయాబెటిస్ కేసులు వస్తున్నాయి. పిల్లల్లోనూ ఈ పరిస్థితి కనిపిస్తోంది. ఈ పరిస్థితి మారాలంటే.. జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. శారీరక శ్రమ, వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను అలవర్చుకోవాలంటున్నారు డాక్టర్లు. ఆఫీసులో పనిచేసేవారైతే.. ఎక్కువసేపు కదలకుండా కూర్చోకూడదు. కనీసం అరగంట %-% గంటకు ఒకసారి లేచి అటూ ఇటూ తిరగాలి. నిత్యం వ్యాయామం చేయడం లేదా వారానికి కనీసం మూడు రోజులైనా కసరత్తులు చేయడం మంచిది. కంటి నిండా నిద్ర కూడా ముఖ్యమే. రోజుకు ఎనిమిది గంటలపాటు.. అంతరాయం లేని నిద్ర ఆరోగ్యానికి అన్ని విధాలా మంచిది. మధుమేహం బారిన పడ్డట్టు నిర్ధారణ అయిన వెంటనే.. బరువు తగ్గగలిగితే రక్తంలో చక్కెరస్థాయిలను అదుపులో ఉంచవచ్చని ఒక అధ్యయనంలో వెల్లడైంది. వైద్యులు, పోషకాహార నిపుణుల సాయంతో ఆహారపుటలవాట్లను మార్చుకుని, రోజూ వ్యాయామం చేయడం ద్వారా బరువు తగ్గడానికి ప్రయత్నం చేయాలి.

# నగరంలో నిర్లక్ష్యంగా సమగ్ర ఇంటింటి సర్వే

### కంట్రోల్‌రూం సేవలను ప్రారంభించిన జీహెచ్‌ఎంసీ

హైదరాబాద్, ప్రజాభూమి



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినటువంటి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అధికారుల నిర్లక్ష్యం కారణంగా చాలా కాలనీల్లో జరగలేదు. అంతలోనే ప్రభుత్వం నగరంలో కుటుంబ సర్వే ముగిసినట్లుగా ప్రకటించడంతో ఆయా కాలనీవాసులు ఆందోళన చెందారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వెల్లడంతో గ్రేటర్ నగర వాసుల కోసం కంట్రోల్ రూమును ఏర్పాటు చేయాలని జీహెచ్‌ఎంసీ(గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్)ను ఆదేశించింది. ఈ మేరకు కుటుంబ సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలనుకునే వారు బల్దియా కంట్రోల్ రూం నంబర్ 040 2111 1111కు సంప్రదించాలని జీహెచ్‌ఎంసీ శుక్రవారం ప్రకటించింది. నగరంలో నిర్లక్ష్యంగా సమగ్ర ఇంటింటి సర్వే : జీహెచ్‌ఎంసీ పరిధిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దారితప్పింది. హైదరాబాద్‌లో వేలాది అపార్టుమెంట్లకు ఎన్యూమరేటర్లు వెళ్లకుండానే వెళ్లినట్లుగా సర్వే ఫారాలను వారే నింపేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో తమకు ఆసక్తి లేదని ఆప్షన్‌తో సర్వే ఫారాలపై ఎన్యుమరేటర్లే పేర్కొంటూ సర్వే ముగిసిందనిపిస్తున్నారు. దాదాపు అధికారులు 20 శాతం ఇళ్లల్లో సమగ్ర కుటుంబ సర్వే చేయలేదు. నగరంలో డిసెంబర్ 2న సమగ్ర కుటుంబ సర్వే పూర్తయిందని అధికారులు వెల్లడించినప్పటికీ తమ ఇంటికి ఎవరూ రాలేదంటూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై పలు ఫిర్యాదులు రావడంతో గ్రేటర్ అధికారులు దీనిపై దృష్టి సారించి టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చారు. కాగా ప్రజల నుంచి సర్వే ద్వారా సేకరించినటువంటి సమాచారం కూడా అసంపూర్తిగా ఉందనే వాదన కూడా వినిపిస్తోంది. ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఐఏఎస్ అధికారులు, పురపాలకశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించినప్పటికీ ఫలితం నామమాత్రంగానే ఉందని సమాచారం. సుమారు 70 ప్రశ్నలతో రూపుదిద్దుకున్నటువంటి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పత్రాన్ని చూసి ప్రారంభంలో ప్రజలు తమ వివరాలను ఇచ్చేందుకు వెనకడుగు వేశారు. ఈ క్రమంలో ఆందోళన వ్యక్తం చేయగా వెంటనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. దీంతో సర్వేకు వెళ్లే ఎన్యుమరేటర్లకు తగిన స్వేచ్ఛ ఇచ్చింది. అయితే ఎక్కువ మంది సిబ్బంది ఆ స్వేచ్ఛను సద్వినియోగం చేసుకోగా మరికొంతమంది దుర్వినియోగం చేశారని ఆరోపణలు వస్తున్నాయి. కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లో దాదాపు 25 శాతం ఇంటింటికి స్టిక్కర్లు అతికించలేదని సమాచారం. ఆల్విన్ సొసైటీలో ఇంటింటి స్టిక్కర్లను అతికించగా సర్వే మాత్రం జరగలేదు. బాలానగర్ సాయినగర్‌లో ఇళ్లకు స్టిక్కర్లని అంటించి మమ అనిపించారు. పాతబస్తీలోని ఛత్రినాక, గౌలిపుర, మూసబౌలి, శ్రీరామ్‌నగర్‌కాలనీ, గాంధీబొమ్మకాలనీ, లంగర్ హౌజ్‌లోని షేక్‌పేట మారుతినగర్, మారుతినగర్, బంజారా హిల్స్ రోడ్డు నెం.1లోని నవీన్‌నగర్, ఆనంద్‌నగర్‌లోని పలు వీధుల్లో, బేగంపేట మయూరినగర్, బల్కంపేట సాయిబాబా టెంపుల్ వీధి, బ్రాహ్మణవాడి, ఓల్డ్‌కస్టమ్స్ బస్తీ, వనస్థలిపురం, ఎస్‌కేడీనగర్ బీఎన్‌రెడ్డి కాలనీతో పాటు మూసాపేట ఆంజనేయనగర్‌లోని పలు అపార్ట్‌మెంట్లను, నిజాంపేట ఇన్‌కాయిస్‌రోడ్డు, గచ్చిబౌలి జనార్ధన్‌హిల్స్ తదితర ప్రాంతాలను గాలికొదిలేశారని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు.

# కాంగ్రెస్ నిర్లక్ష్యం గురుకుల పాలిట శాపం

హైదరాబాద్, ప్రజాభూమి

విద్యార్థుల ఆరోగ్యాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, తద్వారా విద్యార్థులు ప్రాణాలు సంకటంగా మారాయని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం.. గురుకుల విద్యార్థులకు శాపంగా మారిందని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. వికారా బాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయి జన్‌తో అనారోగ్యం పాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న విద్యార్థిని లీలావతిని హరీశ్‌రావు పరామర్శిం చారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 10న కిచిడీ తిని 15 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. మంచి ఆసుపత్రికి పంపకుండా హాస్టల్‌లో ఉంచి వారికి చికిత్స అందించారని పేర్కొన్నారు. నాలుగు రోజులు గడించినా అయినా వారు పూర్తి ఆరోగ్యవంతులు కాలేదు. విద్యార్థిని లీలావతిని నిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. మౌనంగా ఇలా నిమ్స్ ఆసుపత్రి బెడ్‌పై ఉండటం చూస్తే మనసు కలిచివేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విద్యార్థిని త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగుల్చుతున్నది అని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. వాంకిడి గురుకుల విద్యార్థులకు చికిత్స అందించడంలో జరిగిన వైఫల్యం ఇక్కడ కనిపిస్తున్నది. మొన్న శైలజ మృతికి ప్రభుత్వం కారణం అయ్యింది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు? రాష్ట్ర వ్యాప్తంగా కాదు, కనీసం సొంత జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను సైతం పట్టించుకోని నిర్లక్ష్యపు ముఖ్యమంత్రి ఈ రేవంత్ రెడ్డి. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ అభం శుభం తెలియని విద్యార్థులకు శాపం అవుతున్నదని ప్రాణాలను బలిగొంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పినా అర్థం కావడం లేదు అని హరీశ్‌రావు పేర్కొ న్నారు. విద్యా మంత్రి, ఎస్సీ, ఎస్టీ మంత్రి కూడా రేవంత్ రెడ్డి. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖల నిర్వహణలో వైఫ ల్యం. చూడడా నికి వెళ్తే ప్రతిపక్ష నాయకులను అడ్డు కుంటా రు. సబితా ఇంద్రా రెడ్డిని, సత్యవతి రాథోడ్‌ని అరెస్టు చేశారు. ఢిల్లీ పెద్దలను ప్రస న్నం చేసుకోవడంపై ఉన్న ధ్యాస, కనీసం జిల్లాలో ఉన్న పిల్లల భవిష్యత్తుపై లేదా? నిన్న నల్గొండ – కేతేపల్లి మం డలం గురుకులంలో ఐదో తరగతి చదువుతున్న నీలం సాయి గణేష్ పాము కాటుకు గురయ్యాడు. ఆసుపత్రి పాలయ్యా డు. ఫుడ్ పాయిజన్ కేసులు, కుక్క కాట్లు, పాము కాట్లు, ఎలుక కా ట్లు, కరెంటు షాక్‌లు నిత్య కృత్యం అవుతున్న ప్రభుత్వం ము ద్దు నిద్ర వేడడం లేదు. ఇప్పటి వరకు 49 మంది విద్యార్థు లు చనిపోతే ఉలుకు లేదు పలుకు లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# త్వరలోనే బాధిత కుటుంబాన్ని కలుస్తా

హైదరాబాద్, ప్రజాభూమి

తనపై నమోదైన కేసుకు సంబంధించి అనేక విషయాలు మాట్లాడాలని ఉన్నా, కోర్టు ఆదేశాల మేరకు మాట్లాడలేకపోతున్నట్లు అల్లు అర్జున్ స్పష్టం చేశారు. సంధ్య థియేటర్ వద్ద విషాదకర సంఘటన జరగడం పట్ల మరోసారి బాధిత కుటుంబానికి క్షమాపణలు చెప్పిన ఆయన, త్వరలోనే ఆ కుటుంబాన్ని కలుస్తానని వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి తనకు మద్దతు ఇస్తున్న వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇవాళ ఉదయం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలైన అల్లు అర్జున్, జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తనపై చూపించిన ప్రేమ, అభిమానానికి అభిమానులకు, దేశవ్యాప్తంగా మద్దతిచ్చిన మీడియాకు కృతజ్ఞతలు చెబుతున్నానంటూ అల్లు అర్జున్ పేర్కొన్నారు. సంధ్య థియేటర్‌లో జరిగింది అనుకోని ఘటన అని, అందులో తన ప్రమేయం లేదని స్పష్టం చేశారు. గత 20 ఏళ్లుగా సంధ్య థియేటర్‌కు వెళ్తున్నానని, ఇప్పటి వరకు 30 సార్లు సంధ్య థియేటర్‌కు వెళ్లినట్లు తెలిపారు. ఇలాంటి దుర్ఘటన ఎప్పుడూ జరగలేదని అన్నారు. మరోవైపు జైలు నుంచి ఇంటికి చేరుకున్న అల్లు అర్జున్‌కు ప్రముఖుల నుంచి పరామర్శలు వెల్లువెత్తుతున్నాయి. నందమూరి బాలకృష్ణ స్వయంగా అల్లు అరవింద్‌కు ఫోన్ చేసి అల్లు అర్జున్‌తో మాట్లాడి పరామర్శించారు. ఈ మేరకు కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. 'పుష్ప' దర్శక నిర్మాతలతో పాటు హీరోలు విజయ్ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ, రానా, నాగచైతన్య, సుధీర్ బాబు, దర్శకులు రాఘవేంద్రరావు, కొరటాల శివ, వంశి పైడిపల్లి, బి.గోపాల్, ఆర్. నారాయణమూర్తి, నిర్మాతలు సురేశ్ బాబు, దిల్ రాజు, బీవీఎన్ఎస్ ప్రసాద్, సంగీత దర్శకుడు తమన్ సహా పలువురు సన్నిహితులు, మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, అవంతి శ్రీనివాస్‌లు అల్లు అర్జున్‌ను కలిసి మద్దతు ప్రకటించారు. కాసేపు అల్లు అరవింద్, అల్లు అర్జున్‌లతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ముఖ్యంగా చిరంజీవి సతీమణి సురేఖ అల్లుఅర్జున్ నివాసానికి చేరుకోగానే సోదరుడు అల్లు అరవింద్ దగ్గరుండి బన్నీ వద్దకు తీసుకెళ్లారు. తనను హత్తుకొని సురేఖ ఒకింత భావోద్వేగానికి గురికావడంతో అల్లు అర్జున్ కళ్లు చెమ్మగిల్లాయి. ఇలా సినీ, రాజకీయ ప్రముఖులు, సన్నిహితులతో అల్లు అర్జున్ నివాసం వద్ద సందడి నెలకొంది. మరోవైపు అభిమానులు ఎవరూ అర్జున్ నివాసానికి రాకుండా పోలీసులు మూడు వైపుల బారికెడ్లు ఏర్పాటు చేసి భారీ బందోబస్తు నిర్వహించారు. అల్లుఅర్జున్ అరెస్టుపై యావత్ చిత్ర పరిశ్రమ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. అరెస్టును ఖండిస్తూ పలువురు నటీనటులు తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. సినిమా వాళ్లకు సంబంధించిన ఏ విషయంలోనైనా ప్రభుత్వ అధికారులు, మీడియా చూపించే ఉత్సాహం సాధారణ పౌరులపై కూడా ఉండాలని కోరుకుంటున్నట్లు నాని తెలిపారు. మంచి సమాజంలో జీవించాలన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని, ఆ ఘటన నుంచి పరిశ్రమ ఎన్నో పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. ఈ ఘటనలో ఒక వ్యక్తిని నిందించడం సరైనది కాదని నాని అభిప్రాయపడ్డారు. బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్ కూడా ఇదే అంశంపై ఓ సినీ వేడుకలో పరోక్ష వ్యాఖ్యలు చేశారు. భద్రతాపరమైన, ఇతర అంశాలను నటీనటులు ఒక్కరే చూసుకోలేరని, జాగ్రత్తగా ఉండాలని మాత్రమే వాళ్ల చుట్టుపక్కల వారికి సూచిస్తుంటారని వరుణ్ ధావన్ తెలిపారు. ఈ విషయంలో ఒక వ్యక్తిని మాత్రమే నిందించడం అన్యాయమన్నారు. పుష్ప-2 కథానాయిక రష్మిక కూడా బన్నీ అరెస్టుపై ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను తాను నమ్మలేకపోతున్నానని, సంధ్య థియేటర్ వద్ద దురదృష్టకరమని, ఆ ఘటన తన హృదయాన్ని కలచివేస్తుందని పేర్కొంది. అదే సమయంలో ఒకే వ్యక్తిని నిందించడం సబబు కాదని అల్లు అర్జున్‌కు రష్మిక తన మద్దతు ప్రకటించింది. థియేటర్ల వద్ద తొక్కిసలాట ఘటన బాధాకరమన్న నటుడు నితిన్ ఈ ఘటనను తప్పుపట్టడం కంటే దాన్ని నుంచి పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. మరో కథానాయకుడు సందీప్ కిషన్ కూడా బన్నీ అరెస్టును తప్పుపట్టారు. ఊహించని ఘటనలో ఒకే వ్యక్తి ఎలా బాధ్యత వహించగలరని ప్రశ్నించారు. దర్శకుడు అనిల్ రావిపూడి కూడా స్పందిస్తూ సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన మెరుగైన భద్రత అవసరాలను గుర్తు చేస్తుందన్నారు. ఇలాంటి ఘటనలు పురావృతం కాకుండా చూసుకుందామని పిలుపునిచ్చిన అనిల్, బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంలో అర్జున్ బాధ్యతాయుతంగా వ్యవహరించారన్నారు. అలాంటి వ్యక్తిని ఒక్కరినే బాధ్యత వహించమనడం సరైన నిర్ణయం కాదని అనిల్ అభిప్రాయప డ్డారు. మరో దర్శకుడు అజయ్ భూపతి అల్లు అర్జున్ అరెస్టును ఖండించారు. దర్శకుడు రాంగోపాల్ వర్మ అల్లు అర్జున్ అరెస్టుపై ప్రభుత్వాలకు నాలుగు ప్రశ్నలు సంధించారు. పుష్కరాలు, బ్రహ్మోత్సవాల్లాంటి ఉత్సవాల్లో తోపులాటలో భక్తులు పోతే దేవుళ్ల అరెస్టు చేస్తారా అంటూ ప్రశ్నించారు. ఎన్నిక ప్రచారాల తొక్కిసలాటలో ఎవరైనా చనిపోతే రాజకీయ నాయకులన్ని అరెస్టు చేస్తారా అని ప్రశ్నించిన వర్మ, ప్రీ రిలీజ్ ఫంక్షన్లలో ఎవరైనా పోతే హీరో హీరోయిన్లను అరెస్టు చేస్తారా అంటూ తనదైన శైలిలో ప్రశ్నల వర్షం కురిపించారు. అలాగే భద్రత ఏర్పాట్లు పోలీసులు, నిర్వాహకులు తప్ప హీరోలు, ప్రజా నాయకులు ఎలా నియంత్రించగలరని ఆర్జీవీ ప్రశ్నించారు. అల్లు అర్జున్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలియగానే జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి కుటుంబసభ్యులు, సన్నిహితులు తరలివచ్చారు. మెగాస్టార్ చిరంజీవి దంపతులతోపాటు మెగా బ్రదర్ నాగబాబు, రానా, దర్శకులు సుకుమార్, రాఘవేందర్‌రావు వచ్చి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. అటు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు నిర్మాత దిల్‌రాజు వచ్చి స్టేషన్‌లో ఉన్న బన్నీని కలిసి ధైర్యం చెప్పారు. నాంపల్లి కోర్టుకు దర్శకుడు త్రివిక్రమ్, నిర్మాతలు నాగవంశీ, బన్నీ వాసు, ఎస్‌కేఎన్ సహా ఆయన సన్నిహితులు హాజరై కోర్టులో జరుగుతున్న పరిణామాలను గమనించారు. ఎప్పటికప్పుడు అల్లు అర్జున్‌కు ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. అల్లు అర్జున్ అరెస్టుపై మెగాస్టార్ చిరంజీవి, పవన్ కల్యాణ్ ఏ విధంగా స్పందిస్తారనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## ఎట్లుండే తెలంగాణ ఎట్ల అయింది

హైదరాబాద్,ప్రజాభూమి



ఎట్లుండే తెలంగాణ.. ఎట్ల అయింది.. ముఖ్యంగా గురుకుల పిల్లలను చూస్తే బాధేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. సంక్షేమ పాఠశాలలను సంక్షోభ పాఠశాలలుగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. సామాన్య విద్యార్థుల్లో భయాందోళనలు, తల్లి దండ్రులలో ఆవేదన రేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠాలు చెప్పే చోట పాము కాట్లతో పసిబిడ్డల ప్రాణాలు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు ఎవరెస్టు వంటి శిఖరాలను అధిరోహిస్తే .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రి బెడ్లను ఎక్కించారని కేటీఆర్ విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకుల విద్యాలయాల్లో సీట్ల కోసం పోటీ పడితే ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రుల్లో బెడ్ల కోసం పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు అన్నట్టు ఇప్పుడు గురుకులాల బాటపట్టారు. గురుకులాల మొక్కుబడి సందర్శన కాదు.. ఆ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టండి. ఫొటోలకు పోజులు ఇవ్వడం కాదు.. పట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపండి. కెమెరాల ముందు హంగామా చేసుడు కాదు.. గురుకుల బిడ్డల గుండెచప్పుడు వినండి. మంది మార్బలంతో దండయాత్ర చేయకండి.. గురుకుల సమస్యలను తీర్చే ప్రయత్నం చేయండి అని కేటీఆర్ సూచించారు. చివరకు ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకో..



టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు పాకిస్థాన్ మాజీ పేసర్, రావల్పిండి ఎక్స్‌ప్రెస్ షోయబ్ అక్తర్ విచిత్రకరమైన సలహా ఇచ్చాడు. టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకోవాలని భారత స్టార్ పేసర్‌కు సూచించాడు. బుమ్రా టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకోని వైట్‌బాల్ క్రికెట్‌పై ఫోకస్ పెట్టాలన్నాడు. టెస్ట్ క్రికెట్‌లో కొనసాగితే బుమ్రా కెరీర్ దెబ్బతింటుందని హెచ్చరించాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో కొనసాగే సామర్థ్యం బుమ్రాకు లేదన్నాడు. టెస్ట్ క్రికెట్‌లో బుమ్రా కొనసాగాలనుకుంటే బౌలింగ్ వేగం పెంచాలని, ఎక్స్‌ట్రా పేస్ కోసం ప్రయత్నిస్తే గాయపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అభిప్రాయపడ్డాడు. ఓ పోడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో అక్తర్.. బుమ్రా బౌలింగ్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'వన్డే, టీ20ల్లో బుమ్రా అద్భుతమైన ఫాస్ట్ బౌలర్. ఎందుకంటే అతను లెంగ్త్‌ను బాగా అర్థం చేసుకుంటాడు. బంతిని రెండు వైపులా స్వింగ్ చేస్తూ పవర్ ప్లేలో.. డెత్ ఓవర్లలో అద్భుత ప్రదర్శన కనబర్చాడు. కానీ టెస్ట్ క్రికెట్‌లో మాత్రం సుదీర్ఘమైన స్పెల్స్ వేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా బ్యాటర్లు డిఫెన్స్‌కు ప్రయత్నిస్తారు కాబట్టి ఎక్స్‌ట్రా పేస్‌తో బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. లెంగ్త్‌తో పెద్దగా అవసరం ఉండదు. బౌలింగ్‌లో పేస్ లేకుంటే బంతి సీమ్, రివర్స్ స్వింగ్ కాదు. బౌలింగ్‌లో తడబడుతుంటే జనాలు ప్రశ్నించడం మొదలుపెడుతారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బుమ్రా టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకోవడమే ఉత్తమం. ఇప్పటికే టెస్ట్ క్రికెట్‌లో అతను చాలా వికెట్లు తీసాడు. న్యూజిలాండ్‌తో సిరీస్‌లో బుమ్రా దారుణంగా విఫలమయ్యాడు. ఒకవేళ బుమ్రా టెస్ట్ క్రికెట్‌లో కొనసాగాలనుకుంటే బౌలింగ్‌లో వేగాన్ని పెంచాలి. పేస్‌ను పెంచితే గాయపడే ప్రమాదం పొంచి ఉంది. నేనే బుమ్రా ప్లేస్‌లో ఉంటే మాత్రం టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికి పరిమిత ఓవర్లపై ఫోకస్ పెట్టేవాడిని. నేను నా మనసు మాట వినేవాడిని. నేను బాగున్నానని భావిస్తేనే ఆడేవాడిని. బుమ్రా టెస్ట్ క్రికెట్ మాత్రమే ఆడితే సమస్య లేదు. కానీ అతను ఐపీఎల్‌తో పాటు వన్డేలు, టీ20లు, టెస్ట్ క్రికెట్ కూడా ఆడాలనుకుంటున్నాను. వరల్డ్ బెస్ట్ పేసర్ అయిన బుమ్రాను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది. గాయాల బారిన పడకుండా చూసుకోవాలి.'అని షోయబ్ అక్తర్ చెప్పుకొచ్చాడు. టెస్ట్ క్రికెట్‌లో బుమ్రా ఇప్పటికే 42 మ్యాచ్‌లు ఆడి 20.01 సగటుతో 185 వికెట్లు పడగొట్టాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 400 ప్లస్ వికెట్లు పడగొట్టాడు. బుమ్రా నిలకడగా గంటలకు 140 ప్లస్ కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేస్తాడు. అలాంటి బుమ్రా బౌలింగ్‌లో పేస్ లేదని అక్తర్ చెప్పడం హాస్యాస్పదకంగా ఉందని నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు.

## టెస్ట్ క్రికెట్ అంటేనే వెనకడుగు వేస్తున్న షమీ



భారత స్టార్ పేసర్ మహ్మద్ షమీ ప్రస్తుతం తన భవిష్యత్ ప్రాధాన్యతలను నిశ్చయించుకునే దశలో ఉన్నారు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి తిరిగి చేరే బదులు, ఐపీఎల్ 2025 సీజన్‌కు సిద్ధమవడానికి ఆయన ప్రాధాన్యత ఇవ్వవచ్చని తాజా నివేదికలు సూచిస్తున్నాయి. ఇది షమీ తన శారీరక ఫిట్‌నెస్‌ను, తన కెరీర్ ముగింపు దశకు చేరుకుంటున్న దశలో పునరాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఐపీఎల్ 2025 సీజన్ కు గానూ షమీ %బా=ఎ%తో రూ. 10 కోట్ల భారీ ఒప్పందం చేసుకున్నారు. ఈ కారణంగా, అతను తన శక్తిని పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లకు కేంద్రీకరించాలనుకుంటున్నాడని సమాచారం. ముఖ్యంగా, గత ఐపీఎల్ సీజన్‌ను శస్త్రచికిత్స కారణంగా కోల్పోయిన షమీ, ఈసారి పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండటానికి కృషి చేస్తున్నాడు. %దీజజ×% వర్గాల ప్రకారం, షమీ మరింత దేశీయ క్రికెట్ ఆడటంపై దృష్టి పెట్టవచ్చని, అతను త్వరలో విజయ్ హజారే ట్రోఫీలో బెంగాల్ తరపున కనిపించే అవకాశం ఉందని తెలిపాయి. షమీ బౌలింగ్ శక్తిని దృష్టిలో ఉంచుకుంటే, అతను ప్రస్తుతం మ్యాచ్‌కు 10 ఓవర్లు బౌలింగ్ చేయగల ఫిట్‌నెస్‌ను కలిగి ఉన్నాడని వర్గాలు పేర్కొన్నాయి. అయితే, రెడ్ బాల్ క్రికెట్‌లో తనకు తగిన ప్రేరణ లేకపోవడంతో, అతను ప్రాధాన్యతను వైట్ బాల్ ఫార్మాట్‌లకు మార్చే ఉద్దేశ్యంలో ఉన్నట్లు కనిపిస్తోంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో, షమీ తన ఫామ్‌ను ప్రదర్శించాడు. తొమ్మిది మ్యాచ్‌లలో 7.85 ఎకానమీ రేటుతో 11 వికెట్లు తీశాడు. అంతేకాదు, చండీగఢ్‌పై ప్రీ-క్వార్టర్ ఫైనల్ విజయంలో తన ఆల్‌రౌండ్ నైపుణ్యాన్ని ప్రదర్శించి, 17 బంతుల్లో అజేయంగా 32 పరుగులు చేశాడు. భారత పేస్ విభాగం ఇప్పుడు జస్ప్రీత్ బుమ్రా నేతృత్వంలో ముందుకు సాగుతోంది. మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ఆకాష్ దీప్ వంటి యువ బౌలర్లు కూడా తమ పాత్రలను పోషించనున్నారు. షమీ లేని సమయం భారత జట్టుకు కొంత ఇబ్బందిని కలిగించవచ్చు, కానీ ఆయన ఫిట్‌నెస్ పై దృష్టి పెట్టడం, ఐపీఎల్ 2025లో ప్రభావం చూపాలని సంకల్పించుకోవడం, ఆయన కెరీర్ పరిమాణంలో సరైన నిర్ణయంగా భావించవచ్చు.

# ఆకాశ్ దీప్‌ను చూసి నేర్చుకోండి

### - బుమ్రా, సిరాజ్‌లను చతేశ్వర్ పుజారా హితవు



ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్ట్‌లో భారత పేసర్లు జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్‌లు మెరుగ్గా బౌలింగ్ చేయలేదని వెటరన్ బ్యాటర్ చతేశ్వర్ పుజారా అన్నాడు. తొలి 6 ఓవర్లలో ఆసీస్ బ్యాటర్లను ఈ ఇద్దరూ పేసర్లు ఇబ్బంది పెట్టలేకపోయారని విమర్శించాడు. ఈ ఇద్దరి కంటే యువ పేసర్ ఆకాశ్ దీప్ మెరుగ్గా బౌలింగ్ చేశాడని కొనియాడాడు. బ్రిస్బేన్‌లోని గబ్బా స్టేడియం వేదికగా శనివారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించడంతో తొలి రోజు 13.2 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. వర్షంతో మ్యాచ్ ఆగిపోయే సమయానికి ఆస్ట్రేలియా వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా(19 బ్యాటింగ్), నాథన్ మెక్‌స్వీనీ(4 బ్యాటింగ్) ఆచితూచి ఆడారు. ఈ 13.2 ఓవర్లను సిరాజ్, బుమ్రా, ఆకాశ్‌దీప్‌లే వేసారు. ఓవర్‌కాస్ట్ కండిషన్స్‌తో పాటు పిచ్‌పై గ్రాస్ ఉండటంతో వికెట్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటుందని టీమిండియా బౌలర్లు భావించారు. కానీ బుమ్రా, సిరాజ్ బంతులు ఏమాత్రం స్వింగ్ కాలేదు. బంతి స్వింగ్ అవ్వడం లేదని బుమ్రా చెప్పిన మాటలు స్టంప్ మైక్‌లో రికార్డ్ అయ్యాయి. అయితే బుమ్రా సిరాజ్‌లు సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో బౌలింగ్ చేయలేదని ఈ మ్యాచ్‌కు కామెంటేటర్‌గా వ్యవహరిస్తున్న పుజారా అన్నాడు. బుమ్రా, సిరాజ్‌లు.. ఆకాశ్ దీప్‌ను చూసి నేర్చుకోవాలని సూచించాడు. ఆకాశ్ దీప్ సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేసి ఆసీస్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడని చెప్పాడు. బుమ్రా. సిరాజ్‌లు మాత్రం ఎక్స్‌ట్రా ఫుల్ లెంగ్త్, షార్ట్ లెంగ్త్, లెగ్ స్టంప్ లైన్‌లో బౌలింగ్ చేశారని తెలిపాడు. ఆసీస్ పిచ్‌లపై 6 మీటర్ల పొడవున బౌలింగ్ చేయడం సరికాదన్నాడు. పెర్త్ టెస్ట్‌లో బుమ్రా, సిరాజ్ సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేసి వికెట్లు పడగొట్టారని గుర్తు చేశాడు. తొలి 6 ఓవర్లలో విఫలమైనా.. తర్వాత లయను అందుకున్నారని పుజారా చెప్పుకొచ్చాడు. ఉస్మాన్ ఖవాజా, మెక్‌స్వీని భారత బౌలర్ల వైఫల్యాన్ని అందిపుచ్చుకొని క్రీజులో నిలబడ్డారని తెలిపాడు. రెండో రోజు అయిన భారత పేసర్లు సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేయాలని సూచించాడు.

# సంబురాల మధ్య ప్రారంభమైన సంతోష్ ట్రోఫీ..



దాదాపు 57 సంవత్సరాల తర్వాత హైదరాబాదులో జరుగుతున్న సంతోష్ ట్రోఫీ ఫుట్ బాల్ పోటీలు ఈరోజుశ్రీనిధి ఫుట్ బాల్ క్లబ్ లో ప్రారంభం అయ్యాయి. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవిలు ఆల్ ఇండియా ఫుట్ బాల్ ఫెడరేషన్ కార్యదర్శి, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, తెలంగాణ ఫుట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ జిపి ఫాల్గుణ, డిప్యూటీ డైరెక్టర్లు అశోక్ కుమార్, సుజాత, స్పెషల్ ఆఫీసర్లు భాష, మధు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫుట్బాల్ క్రీడకు జాతీయస్థాయిలో అతిపెద్ద టోర్నమెంట్ అయిన సంతోష్ ట్రోఫీ 57 సంవత్సరాల తర్వాత హైదరాబాదు నగరంలో నిర్వహించడం సంతోషకరమన్నారు. హైదరాబాద్ ఫుట్ బాల్ కు పునర్ వైభవం తీసుకొచ్చేందుకు ఇంటర్ కాంటినెంటల్ కప్ 20 24 ఫిఫా ఫ్రెండ్లీ మ్యాచ్ తోపాటు సంతోష్ ట్రోఫీ ని నిర్వహించామని మరిన్ని జాతీయ అంతర్జాతీయ పోటీలకు తెలంగాణ వేదికగా మారనుందని ఆయన అన్నారు.

## ఆస్ట్రేలియాపై కోహ్లీ అరుదైన ఫీట్..



భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య మూడో టెస్టు బ్రిస్బేన్ వేదికగా ప్రారంభమైంది. ఈ టెస్టులో మైదానంలోకి దిగిన వెంటనే విరాట్ కోహ్లీ సెంచరీ పూర్తి చేశాడు. విరాట్ కోహ్లీ చేసిన ఈ సెంచరీ పరుగులతో కాదండోయ్.. అతను ఆడిన మ్యాచ్‌లది. బ్రిస్బేన్‌లో విరాట్ కోహ్లీ చేసిన ఈ అపూర్వ సెంచరీ కారణంగా సచిన్ టెండూల్కర్ రికార్డు కూడా ప్రమాదంలో పడినట్లే. నిజానికి ఒకే ప్రత్యర్థిపై అత్యధిక మ్యాచ్‌లు ఆడిన రికార్డు మాస్టర్ బ్లాస్టర్ టెండూల్కర్ పేరిట ఉంది. ఆస్ట్రేలియాపై మాత్రమే అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా సచిన్ టెండూల్కర్ రికార్డు సృష్టించాడు. అతను ఈ జట్టుపై 110 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. అదే సంఖ్యలో మ్యాచ్‌లు ఆడుతున్న ఈ రికార్డు శ్రీలంకకు చెందిన మహేల జయవర్ధనే పేరిట ఉంది. అయితే, జయవర్ధనే భారత్‌పై 110 మ్యాచ్‌లు ఆడాడు. ఒక ప్రత్యర్థిపై అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో సచిన్ పేరు కూడా రెండో స్థానంలో ఉంది. శ్రీలంకతో 109 మ్యాచ్‌లు ఆడి ఈ ఘనత సాధించాడు. ఆ తర్వాత, పాకిస్థాన్‌తో 105 మ్యాచ్‌లు, భారత్‌తో 103 మ్యాచ్‌లు ఆడిన సనత్ జయసూర్య పేరు జాబితాలో రెండుసార్లు కనిపిస్తుంది. 103 మ్యాచ్‌లు ఆడిన రికార్డు మరోసారి జయవర్ధనే పేరిట ఉంది. పాకిస్థాన్‌పై ఈ ఘనత సాధించాడు. అయితే, వీటన్నింటి కంటే ఇప్పుడు విరాట్ కోహ్లీ ముందుకు వెళ్లే అవకాశం ఉంది. దీంతో ప్రపంచంలో ఒకే ప్రత్యర్థితో అత్యధిక క్రికెట్ మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా అవతరించనున్నాడు. ఆస్ట్రేలియాతో 100వ మ్యాచ్ ఆడుతున్న విరాట్ కోహ్లీ ఈ జట్టుతో తదుపరి 11 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన వెంటనే ఈ రేసులో ముందుకు వెళ్లనున్నాడు.

# మూడో టెస్ట్‌కు వర్షం అంతరాయం

### - తొలి రోజు ఆట రద్దు..



ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న మూడో టెస్ట్‌కు వర్షం అంతరాయం కలిగించింది. బ్రిస్బేన్‌లోని గబ్బా స్టేడియం వేదికగా శనివారం ప్రారంభమైన ఈ మ్యాచ్ తొలి రోజు ఆటను అంపైర్లు రద్దు చేశారు. ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.వర్షంతో మ్యాచ్ ఆగిపోయే సమయానికి ఆస్ట్రేలియా 13.2 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా(19 బ్యాటింగ్), నాథన్ మెక్‌స్వీనీ(4 బ్యాటింగ్) ఆచితూచి ఆడారు. జస్ప్రీత్ బుమ్రా, సిరాజ్, ఆకాశ్ దీప్ బంతులను చాకచక్యంగా ఎదుర్కొన్నారు. రెండో రోజు ఆట భారత కాలమాన ప్రకారం ఆదివారం ఉదయం 5.20 గంటలకు ప్రారంభం కానుంది. ఆట సజావుగా సాగితే 98 ఓవర్లు ఆడించనున్నారు. అయితే రెండో రోజు కూడా వర్షం ముప్పు పొంచి ఉంది. దాంతో అభిమానులను ఆందోళనకు గురవుతున్నారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన టీమిండియా బౌలింగ్ ఎంచుకుంది. 5.3 ఓవర్ల పాటు ఆట జరగ్గానే వర్షం రావడంతో అంపైర్లు, ఆటగాళ్లు స్టేడియం నుంచి బయటకు పరుగెత్తారు. వర్షం తగ్గడంతో తిరిగి ఆట ప్రారంభమైంది. కానీ మరో 7.5 ఓవర్ల పాటు ఆట జరగ్గా వర్షం మరోసారి అంతరాయం కలిగించడంతో అంపైర్లు ముందుగానే లంచ్ బ్రేక్ ప్రకటించారు. ఆ తర్వాత వర్షం ఎంతకీ తగ్గకపోవడంతో తొలి రోజు ఆటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇక ఓవర్‌కాస్ట్ కండీషన్స్ నేపథ్యంలోనే బౌలింగ్ ఎంచుకున్నానని టాస్ సందర్భంగా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. కొంచెం ఓవర్‌కాస్ట్ కండిషన్స్ ఉండటంతో పాటు పిచ్‌పై గ్రాస్ కూడా ఉంది. ఈ కండిషన్స్‌ను ఉపయోగించుకోవాలనుకుంటున్నాం. ఇప్పటికే మేం చాలా క్రికెట్ ఆడాం. గత రెండు మ్యాచ్‌ల్లో ఇరు జట్లు మెరుగైన ప్రదర్శన చేశాయి. ఈ మ్యాచ్ మాకు చాలా కీలకం. మాపై ఉన్న అంచనాలను అందుకోవాలనుకుంటున్నాం. మంచి క్రికెట్ ఆడుతాం. విజయవకాశాలను అందిపుచ్చుకోవాలి. గత మ్యాచ్‌లో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయాం. అందుకే ఓటమిపాలయ్యాం. ఈ మ్యాచ్ కోసం కుర్రాళ్లంతా సిద్దంగా ఉన్నారు. ఎప్పుడెప్పుడు ఆడుదామా? అనే ఉత్సాహంతో ఉన్నారు. మ్యాచ్ సాగుతున్నా కొద్దీ ఈ వికెట్ బ్యాటింగ్‌కు అనుకూలిస్తోంది. తుది జట్టులో మేం రెండు మార్పులు చేశాం. అశ్విన్, హర్షిత్ రాణా స్థానాల్లో రవీంద్ర జడేజా, ఆకాశ్ దీప్ జట్టులోకి వచ్చారు. టీమ్ కాంబినేషన్‌లో భాగంగానే ఈ మార్పులు చేశాం.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

## ఇది ముమ్మాటికీ రాజకీయమే : పూనమ్ కౌర్




చిక్కడ పల్లి పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం.. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడం.. హైకోర్టు మధ్యం తర బెయిల్‌ను మంజూరు చేయడం.. రాత్రంతా బన్నీ జైల్లోనే ఉండటం అంద రికీ తెలిసిందే. శనివారం ఉదయమే బన్నీని జైలు నుంచి విడు దల చేశారు. ఇక సెలెబ్రిటీలు అయితే బన్నీకి అండగా నిలిచారు. టాలీవుడ్ మొత్తం కదిలి వచ్చింది. అల్లు అర్జున్ కోసం బాలీవుడ్ స్టార్లు కూడా మాట్లాడి మద్దతు తెలిపారు. ఇక సోషల్ మీడియాలో బన్నీ అరెస్ట్ మీద భిన్న వాదనలు అయితే వినిపించాయి. స్టార్ అయితే ఏంటి నేషనల్ అవార్డు విన్నర్ అయితే ఏంటి చట్టం ముందు అంద రూ సమానులే.. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది అని కొందరు అన్నారు. ఇక రేవంత్ రెడ్డి కక్ష్య సాధింపు చర్యలు అంటూ ప్రతిపక్షాలు మండ పడ్డా యి. ఈ హడావిడిలో పూనమ్ కౌర్ కూడా కొన్ని సెటైర్లు వేసింది. అల్లు అర్జున్ ఫోటోలను షేర్ చేస్తూ.. నా ఫేవరేట్ హీరో అని చెప్పింది. ఇక తాజాగా మరో ట్వీట్ వేసింది. ఇందులో అధికారాన్ని దుర్వినియోగం చేయడమే రాజకీయం.. ఆ అధికా రాన్ని ప్రజల అభివృద్ధికి వాడటమే నాయకత్వం అంటూ కౌంటర్ వేసింది. అంటే రేవంత్ రెడ్డి తన పవర్‌ను మిస్ యూజ్ చేస్తున్నాడని, రాజకీయాలు చేస్తున్నాడని పూనమ్ కౌర్ చెప్పకనే చెబుతూ కౌంటర్లు వేసింది. అల్లు అర్జున్ మాత్రం బయటకు వచ్చి మీడియాతో మాట్లాడు తూ.. చట్టపరిధిలో ఈ కేసు ఉందని, భార త న్యాయ వ్యవస్థ మీద తనకు పూర్తి నమ్మకం ఉందని, ఈ కేసు గురించి తాను బయట మాట్లాడను అని చెప్పే సి వెళ్లిపోయాడు. మరి నెక్ట్స్ బన్నీ ఎలాంటి స్టెప్ తీసు కుంటా డో చూడాలి. వారాల అనం తరం ఈ కేసులో ఏ ట్విస్టులు చోటు చేసుకుంటాయో చూడాలి.

## ప్రభాస్ ‘హనుమాన్’ కాంబో సంక్రాంతి అప్‌డేట్..!



ప్రభాస్ ప్రస్తుతం చేస్తున్న సినిమాలు, చేయాల్సిన సినిమాలు చాలానే ఉన్నాయి. బ్యాక్ టు బ్యాక్ సలార్, కల్కి 2898 ఏడీ సినిమాలతో విజయాలను సొంతం చేసుకున్న ప్రభాస్ ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో రాజాసాబ్ సినిమాను చేస్తున్నారు. మరో వైపు సీతారామం సినిమా దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ సినిమాను చేస్తున్నాడు. ఈ రెండు సినిమాలు కాకుండా ప్రభాస్ ఇప్పటికే సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో ‘స్పిరిట్’, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ‘సలార్ 2’, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ‘కల్కి 2898 ఏడీ’ సీక్వెల్ చేయాల్సి ఉంది. ఈ సినిమాలతో పాటు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ఒక సినిమాను ప్రభాస్ చేసేందుకు ఓకే చెప్పాడు. హనుమాన్ సినిమాతో సూపర్ హిట్ దక్కించుకుని బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు కమిట్ అయిన ప్రశాంత్ వర్మ మొదట బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ హీరోగా సినిమా చేస్తాడనే వార్తలు వచ్చాయి. అధికారికంగా ప్రకటన సైతం వచ్చింది. కానీ కొన్ని కారణాల వల్ల ఆ సినిమా సైడ్ అయ్యింది. అందుకే ప్రశాంత్ వర్మ వెంటనే ప్రభాస్ హీరోగా సినిమాను మొదలు పెట్టబోతున్నాడని సమాచారం అందుతోంది. ప్రస్తుతం స్పీడ్‌గా ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుపుతున్న ప్రశాంత్ వర్మ అతి త్వరలోనే సినిమా రెగ్యులర్ షూటింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నాడనే వార్తలు వస్తున్నాయి. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందబోతున్న ప్రభాస్ సినిమాను 2025 జనవరిలో సంక్రాంతి సందర్భంగా ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. ఈ సంక్రాంతికి ప్రారంభించి 2026 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్రశాంత్ వర్మ ప్లాన్ చేస్తున్నాడు అంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకుంటున్న ప్రభాస్, విభిన్న చిత్రాల దర్శకుడిగా పేరున్న ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో సినిమా చేయబోతున్న నేపథ్యంలో అంచనాలు భారీగా ఉన్నాయి. ఒక రియల్ సూపర్ హీరో కథతో ప్రశాంత్ నీల్ సినిమా ప్రభాస్‌తో ఉంటుంది అనే వార్తలు వస్తున్నాయి హనుమాన్ సినిమాకి సీక్వెల్‌గా రూపొందుతున్న జై హనుమాన్ సినిమా షూటింగ్ ఇప్పటికే ప్రారంభం అయ్యింది. త్వరలోనే ఆ సినిమా విడుదల తేదీ పై స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి. 2025లో ఏ క్షణంలో అయినా జై హనుమాన్ విడుదల ఉంటుంది అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఆ విషయమై క్లారిటీ రావాల్సి ఉంది. హనుమాన్ సినిమా సీక్వెల్‌గా జై హనుమాన్ రూపొందిస్తున్న ప్రశాంత్ వర్మ ఎలా ప్రభాస్ సినిమాను పట్టాలెక్కిస్తాడు అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆ విషయమై త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశాలు ఉన్నాయి.


## అల్లు అర్జున్‌తో పెట్టుకుంటే సర్వనాశనం అవుతారు

### - ప్రముఖ రచయిత చిన్నికృష్ణ సంచలన కామెంట్




సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనకు సంబంధించిన కేసులో అరెస్టైన టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్ చంచల్‌గూడ జైలు నుంచి శనివారం ఉదయం 6.40 గంటలకు విడుదలయిన విషయం తెలిసిందే. జైలు నుంచి ఆయన జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బన్నిని పరామర్శించేందుకు సినీ సెలబ్రిటీలు అల్లు నివాసానికి చేరుకుంటున్నారు. ఈ క్రమంలోనే అల్లు అర్జున్ ఇంటికి చేరుకున్న టాలీవుడ్ రచయిత చిన్ని కృష్ణ బన్నీ అరెస్ట్‌పై సంచలన వ్యాఖ్యలు చేశాడు. అల్లు అర్జున్‌కు మరక అంటించాలని చుసిన ఏ నాయకుడు అయినా, ఏ ప్రభుత్వం అయినా సర్వనాశనం అయిపోతారని చిన్ని కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశాడు. అల్లు అర్జున్ వెనకాల ఒక కుటుంబం ఉంది, అల్లు అర్జున్ వెనకాల చిరంజీవి అనే ఒక మహా శక్తి ఉంది అంటూ చిన్ని కృష్ణ తెలిపాడు.

## థాయ్‌లాండ్ బీచ్‌లో దిశా పటానీ బికినీ షో



బికినీ బీచ్ సెలబ్రేషన్స్ లో చెలరేగిపోవడం ఎలానో దిశా పటానీకి నేర్పాల్సిన పని లేదు. బికినీలు, స్విమ్ సూట్లతో అగ్గి రాజేయడంలో దిశా ఇప్పటికే పీహెచ్‌డి పూర్తి చేసింది. లోదుస్తుల కంపెనీ కెల్విన్ క్లెయిన్ బ్రాండ్ అంబాసిడర్ గా కొన్నేళ్లుగా అలుపెరగకుండా సేవలందిస్తున్న ఈ బ్యూటీ ఫ్యాన్స్ ఫాలోయింగ్ గురించి తెలి సిందే.ప్రస్తుతం దిశా థాయ్‌లాండ్‌లోని కో స్యామ్యూయ్ బీచ్‌లో తన గాళ్స్ గ్యాంగ్ తో చిల్ చేస్తోంది. ప్రస్తుత బీచ్ డేస్‌ను చాలా స్పెషల్ గా ప్లాన్ చేసింది దిశా. ఇటీ వల తన ఇన్‌స్టాలో ఓ మిర్రర్ సెల్ఫీని షేర్ చేసింది. ఈ సెల్ఫీ నిజంగా స్టన్నర్.. దిశాలోని హై స్టైల్ ఎనర్జీ ఈ లుక్‌లో కనిపిస్తోంది. నారింజ పూల డీటెయిలింగ్‌తో రూపొందిన పసుపు రంగు బికినీలో దిశా మైండ్ బ్లాక్ చేసింది.తనదైన స్టైలిష్ లుక్‌తో హాలిడేని స్పెషల్‌గా మార్చింది. అందమైన గొలుసు నెక్‌లైన్ ... లోవెయిస్ట్ బికినీ బాటమ్స్‌తో మైండ్ బ్లాక్ చేసింది. ఈ హాలీడే ట్రిప్ లో దిశాతో పాటు చిల్ చేస్తున్న గాళ్స్ గ్యాంగ్ లో టైగర్ ష్రాఫ్ సోదరి కృష్ణ ష్రాఫ్.. మౌని రాయ్ కూడా ఉన్నారు. ఈ ముగ్గురూ పూల్ సైడ్ ట్రీట్ ని ఆస్వాధిస్తూ దుమ్ము రేపు తున్నారు. థాయ్‌లాండ్ వెకేషన్ సూపర్ స్టైలిష్‌గా మారింది. ఆ ముగ్గురూ కలిసి ఉన్న ఫోటోలు కూడా వైరల్‌గా మారుతున్నాయి. దిశా పటానీ ఇటీవల వరుసగా సౌత్ లో పాన్ ఇండియా సినిమాల్లో నటిస్తోంది. కల్కి 2898 ఏడి తర్వాత ఇటీవలే సూర్య కంగువలో నటించిన సంగతి తెలిసిందే. మరోవైపు హిందీలోను ఈ భామ వెల్ కం టు ది జంగిల్ అనే భారీ మల్టీస్టారర్‌లో నటిస్తోంది.

## యాంకర్ స్రవంతి.. వైట్ షర్ట్‌లో గ్లామర్ బ్లాస్ట్..



యాంకర్ స్రవంతి చొక్కారపు గురించి అందరికీ తెలిసిందే. కొన్ని నెలలుగా ఇండస్ట్రీ వర్గాల్లో ఆమె పేరు గట్టిగానే వినిపిస్తోంది. స్టార్ హీరోల సినిమాల ఈవెంట్స్ లో హోస్ట్ గా ఎక్కువగా అమ్మడే కనిపిస్తున్నారు. అనేక టీవీ షోలు, సినీ ప్రముఖులతో ఇంటర్వ్యూలు, వివిధ మూవీ ఫంక్షన్స్ తో బిజీగా బిజీగా గడుపుతున్నారు ముద్దుగుమ్మ. ఇక సోషల్ మీడియాలో స్రవంతికి క్రేజ్ వేరే లెవెల్ లో ఉంది. స్టార్ట్ హీరోయిన్స్ ను మించిన అందంతో సందడి చేస్తుంటారు. ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ ను పోస్ట్ చేస్తుంటారు. ఫుల్ యాక్టివ్ గా ఉంటూ సందడి చేస్తుంటారు. ఫాలోవర్స్ ను ఎప్పుడూ డిస్సాపాయింట్ చేయరు. అటు మోడ్రన్ గా.. ఇటు ట్రెడిషనల్ గా కనిపిస్తూ మెప్పిస్తుంటారు. %ూశ్రీంశీ =ఝఎ% - గేమ్ ఛేంజర్ బుకింగ్స్.. స్కై డైవింగ్ చేసి మరీ.. గ్లామరస్ గా కనిపిస్తూ నెట్టింట హీట్ పుట్టిస్తుంటారు. తన పిక్స్ తో సెగలు రేపుతుంటారు. అలా ఎప్పుడూ ట్రెండింగ్ లోనే ఉంటారు. తాజాగా కొత్త ఫోటోస్ ను షేర్ చేశారు. జీన్ అండ్ షర్ట్ లో అందాలు ఆరబోశారు. టోర్న్ జీన్ వేసుకున్న అమ్మడు.. వైట్ కలర్ షర్ట్ తో గ్లామర్ షో చేశారు. ఆ షర్ట్ పై ఉన్న లిప్స్ సింబల్స్ తో అట్రాక్ట్ చేస్తున్నారు. క్రేజీగా జడ వేసుకున్న స్రవంతి.. తన లుక్స్ తో ఫిదా చేశారు. తన అందాలతో మైండ్ బ్లాక్ చేశారు. రకరకాల పోజులతో ఫ్లాట్ చేశారు. అందరి దృష్టిని తనవైపు తిప్పుకున్నారు. ప్రస్తుతం ఆమె పిక్స్ ఫుల్ వైరల్ గా మారాయి. మేడమ్ సర్ మేడమ్ అంతే అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. పిక్స్ సూపర్ అని చెబుతున్నారు. %ూశ్రీంశీ =ఝఎ% - బన్నీ అరెస్ట్ పై నార్త్ ఆడియన్స్ ని రియాక్షన్! అయితే మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసిన స్రవంతి.. ఆ తర్వాత యూట్యూబ్ యాంకర్ గా మారారు. అతి తక్కువ సమయంలో మంచి క్రేజ్ సంపాదించుకున్నారు. అనేక మంది సెలబ్రిటీస్ ను ఇంటర్వ్యూస్ చేసి పాపులర్ అయ్యారు. పలు టీవీ ఛానెల్స్ లో వచ్చిన ప్రోగ్రామ్స్ లో సందడి చేశారు. బ్లాక్ బస్టర్ మూవీ పుష్ప టీమ్ తో చేసిన ఇంటరాక్షన్ తో లైమ్ లైట్ లోకి వచ్చారు. ఆ క్రేజ్ తో బిగ్ బాస్ హౌస్ లో అడుగుపెట్టే ఛాన్స్ అందుకున్నారు. ఆ షోతో తెలుగు వారికి బాగా చేరువయ్యారు. తన అందం, ఆటతో అలరించారు. హౌస్ నుంచి బయటకు వచ్చాక.. యాంకర్ గా ఫుల్ బిజీ అయిపోయారు. సోషల్ మీడియాలో భారీ సంఖ్యలో ఫాలోవర్స్ దక్కించుకున్నారు.